ఈనాడు కర్నూలు
బుధవారం 16 ఆగస్టు 2017 16 పేజీలు

సమష్టిగా సర్వతోముఖాభివృద్ధి

☛ కలెక్టర్ సత్యనారాయణ

☛ జిల్లా కేంద్రంలో ఘనంగా స్వాతంత్ర్య దిన వేడుకలు








కర్నూలులో జెండా వందనం చేస్తున్న కలెక్టర్, ఎస్పీ

కర్నూల (గాయత్రీఎస్టేట్, సచివాలయం), న్యూస్‌టుడే: ఎంతో మంది స్వాతంత్ర్య సమరయోధులు ప్రాణాలు అర్పించి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారని, వారి స్ఫూర్తితో జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేద్దామని కలెక్టర్ సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలోని పోలీసు కవాతు మైదానంలో 71 స్వాతంత్ర్య దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయజెండా ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమంలో జిల్లా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందన్నారు. ముత్తుకూరు గౌడప్ప, గులాం రసూల్‌ఖాన్, ఉయ్యాలవాడ నర్సింహారెడ్డి, గోసాయి వెంకన్న, ఓబన్న, రోసిరెడ్డి వంటివారు వీరోచితంగా పోరాడినట్లు వివరించారు. 1929లో మహాత్మా గాంధీ జిల్లాలో పర్యటించి ప్రజల్లో స్ఫూర్తి నింపారన్నారు. ప్రభుత్వాలు నిరుపేదల సంక్షేమ కోసం నిరంతరం శ్రమిస్తున్నాయని, సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా అందరం కృషిచేయాలన్నారు. సమాజంలో అవినీతి మహమ్మారి క్యాన్సర్‌లా విస్తరిస్తోందని, అందరం తీవ్రంగా నష్టపోతున్నామని వివరించారు. అవినీతి రహిత జిల్లాగా మార్చేందుకు అందరం ప్రతినబూని (మిగతా 2లో)

ఎక్కడికెళ్లారో..!

విద్యాశాఖలో 55,392 మంది విద్యార్థుల చిరునామాలు గల్లంతు

ప్రజాసాధికార గణనతో సరిపోలని వివరాలు



కర్నూలు విద్య, న్యూస్‌టుడే: సర్వశిక్షా అభియాన్ యంత్రాంగం జల్లెడ చేతపట్టింది. జిల్లాలో ఏకంగా 55 వేలమంది చిన్నారుల వివరాలు ఛైల్డ్ ఇన్ఫోతో సరిపోలడం లేదు. వీరంతా ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన పిల్లలు కావడం విశేషం. ప్రజాసాధికార గణనలో నమోదైన వీరంతా ప్రస్తుతం ఎక్కడ ఉన్నారో తెలియడం లేదు. వీరి వివరాలు గుర్తించడానికి ప్రధానోపాధ్యాయులు, పీఆర్టీ, సీఆర్పీ, ఐఆర్‌టీలకు బాధ్యతలు అప్పగించింది.

జిల్లాలో 2016 యుడైస్ ప్రకారం 2,940 పాఠశాలలు ఉన్నాయి. 1-10వ తరగతి వరకు 4,00,824 మంది విద్యార్థులు చదువుతున్నారు. నూతన విద్యా సంవత్సరానికి సంబంధించి పాత, కొత్త విద్యార్థుల ప్రవేశాల వివరాలను ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులు అంతర్జాలంలో పొందుపరుస్తున్నారు. 2016లో నిర్వహించిన సాధికార గణనలో భాగంగా సిబ్బంది ఇంటింటికి తిరిగి (మిగతా 2లో)

జట్టుకట్టి.. ఉట్టికొట్టి..



శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు మంగళవారం జిల్లాలో వైభవంగా సాగాయి. పాఠశాలల్లో ప్రదర్శించిన వెన్నదొంగల వేణుగానాలు.. చిన్ని గోపికల నృత్యాలు అలరించాయి. ఆలయాల్లో నందనందనుడి అలంకరణలు, పూజలు నయనానందం కలిగించాయి. భజనలు, భక్తిగీతాలు, ప్రవచనాలు వీనుల విందు చేశాయి. మాధవుడి ఊరేగింపులు శోభాయమానంగా సాగాయి. ఎమ్మిగనూరు తేరుబజారులో యాదవ సంఘం వారు ఏర్పాటు చేసిన ఉట్టికొట్టే కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

–న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

నాటి ఆధిపత్యం వ్యక్తిదా? జెండాదా?



● అది మాదంటే మాదంటున్న తెదేపా-వైకాపా

కర్నూలు: గత ఎన్నికల్లో మెజార్టీ వ్యక్తిని బట్టి వచ్చిందా? లేక పార్టీ జెండాను చూసి ఓట్లేశారా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ప్రజలకు భూమాతో ఉన్న అనుబంధం.. సమస్యలపై ఇచ్చిన భరోసా... శిల్పాపై వ్యతిరేకత తదితర కారణాలతో నాడు వైకాపా విజయం సాధించిందని అధికార పార్టీ చెబుతోంది. మరోవైపు ప్రతిపక్షం కేవలం వైఎస్ రాజశేఖర్‌రెడ్డిపై ఉన్న అభిమానంతోనే జెండాను చూసి ఓట్లు వేశారంటూ చెప్పుకొంటున్నారు. ఇలా గత ఎన్నికల ఫలితాల్లో వచ్చిన మెజార్టీ ఈసారి తమవైపు ఉంటుందంటే. . తమవైపు అంటూ ఇరు ప్రధాన పార్టీలు గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నాయి. నంద్యాల పట్టణం, నంద్యాల, గోస్పాడు మండలాల్లో గతంలో కంటే ఎక్కువ మెజార్టీ వచ్చేలా వ్యూహ-ప్రతివ్యూహాలతో పావులు కదుపుతున్నారు. ఈ క్రమంలో తెదేపా 18 క్లస్టర్లుగా నంద్యాల నియోజకవర్గాన్ని విభజించి రాష్ట్రంలోని ఇతర జిల్లాల నుంచి వచ్చిన ఎమ్మెల్యేలతో క్షేత్రస్థాయి కార్యాచరణ అమలుచేస్తున్నారు. ఇటువైపు వైకాపా సైతం 26 మంది ఎమ్మెల్యేలను రంగంలోకి దించింది.

ఆట ఆనాడు అలా...

2014 ఎన్నికల ఫలితాల లెక్కింపులో తొలి రెండు రౌండ్లలో భూమాకు మెజార్టీ రాగా... మూడు నుంచి ఆరు రౌండ్ల వరకు శిల్పాకు మెజార్టీ వచ్చింది. ఆ తర్వాత 10వ రౌండ్‌లో 20 ఓట్లతో స్వల్ప మెజార్టీ కనబర్చిన శిల్పా.. 14, 15 రౌండ్లలో మాత్రమే మెజార్టీ సాధించారు. 4వ రౌండ్‌లో శిల్పాకు ఆధిపత్యం కనిపించినా ఆ తర్వాత డీలా పడ్డారు. భూమా నాగిరెడ్డి 8వ రౌండ్ నుంచి ఆధిపత్యంలో నిలిచి చివరి వరకు అదే కొనసాగించారు. భూమా నాగిరెడ్డికి మొత్తం వచ్చిన మెజార్టీ 3,604 ఓట్లలో నంద్యాల మండల పరిధిలో అత్యధికంగా 2,648 వరకు మెజార్టీ వచ్చింది. ఇలా నంద్యాల మండల పరిధిలోని 20 గ్రామపంచాయతీల్లోని 1-17 బూత్‌లు, 167-201 బూత్‌లలో మొదటి నుంచి భూమాకు ఆధిపత్యం తెచ్చాయి. గోస్పాడు మండల పరిధిలో 757 ఓట్ల మెజార్టీ వచ్చింది. ఇక నంద్యాల పట్టణంలో నువ్వా-నేనా అన్న తీరున తీవ్ర పోటీ నెలకొంది. 199 ఓట్ల మెజార్టీని భూమా సొంతం చేసుకున్నారు.

గెలుపునకు మలుపు ఏది?

ప్రస్తుత ఉప ఎన్నికల్లో ఈ గణాంకాలతో గెలుపు మావైపంటే మావైపు ఉందంటూ ఇరుపార్టీలు ఓవైపు మనసు తేలిక చేసుకుంటున్నా, మెజార్టీ దేనిని బట్టి వచ్చిందనే డైలమాలో పడ్డారు. దీన్నికై లోతైన విశ్లేషణలతో ఎవరికివారు 'గత గెలుపు' కోణాలు అన్వేషిస్తున్నారు. ఆనాడు శోభా నాగిరెడ్డి మృతితో సానుభూతితో ఓట్లు వచ్చాయని భూమా గెలుపుపై వైకాపా వర్గం చెబుతోంది. కాగా.. భూమా గ్రూపును చూసి ఓట్లు వేశారని మరో వర్గం చెబుతున్నారు. గోస్పాడు మండల పరిస్థితిపై ఇదే తార్కాణంగా తెదేపావారు విశ్లేషిస్తున్నారు. నంద్యాలకు ఎన్నికల్లో (మిగతా 2లో)

దృష్టంతా ద్వితీయశ్రేణి నాయకులపైనే

☛ లాక్కున్నేందుకు నేతల పోటీ

☛ నిన్న ఒక పార్టీలో.. నేడు మరో పార్టీలో



న్యూస్‌టుడే, నంద్యాల: నంద్యాల ఉప ఎన్నికల ప్రస్థానం రాజకీయ ప్రహసనంగా మారింది. నేతలంతా ఆ ప్రాంతాల్లో ఓట్లపై ప్రభావం చూపే ద్వితీయశ్రేణి నాయకులపై దృష్టి సారించారు. ఏమాత్రం కాస్త ఓట్లు సాధిస్తాడు అన్న పేరున్నా చాలు. తెదేపా, వైకాపా నేతలు వారి ఇంటిముందు వాలిపోతున్నారు. వారు మాట్లాడకముందే తమ పార్టీ కండువా కప్పి ఫొటోలు దిగి పార్టీలో చేరినట్లు ప్రకటనలు ఇస్తున్నారు. దీంతో మరుసటిరోజే మరోపార్టీ అభ్యర్థి ఎలాగోలా ఆ ద్వితీయశ్రేణి నాయకుడిని తమవైపు లాక్కుని తమ (మిగతా 2లో)

(మొదటిపేజీ తరువాయి) కుటుంబాల వివరాలను నమోదు చేశారు. అందులో 6-16 సంవత్సరాల చిన్నారుల వివరాలు సేకరించారు. గణనలో నమోదైన సంఖ్యకు, ఛైల్డ్‌ఇన్ఫోకు అనుసంధానం చేసే ప్రయత్నంలో జిల్లాలో సోమవారం నాటికి 55,392 మంది విద్యార్థుల వివరాలు లెక్కతేలడం లేదు. గతేడాది కూడా హెచ్‌ఆర్‌డీ సర్వేకు, ఛైల్డ్‌ఇన్ఫోకు సుమారుగా 40 వేల మంది విద్యార్థుల వ్యత్యాసం కనిపించింది.

ఎక్కడికెళ్లారో..!



23 మందికి తాఖీదులు

ప్రజాసాధికార గణనలో గుర్తించిన పిల్లల చిరునామాల జాబితాను గ్రామాలవారీగా ప్రధానోపాధ్యాయుల ఈ మెయిళ్లకు మండల విద్యాధికారులు అందజేశారు. ఆ జాబితాల సహాయంతో పిల్లల వివరాలను సేకరించడంలో సిబ్బంది నత్తతో పోటీపడుతున్నట్లు తెలుస్తోంది. విద్యార్థుల నమోదు రాష్ట్రస్థాయిలో మన జిల్లా ఆరో స్థానంలో ఉంది. ఇటీవల 50 % కన్నా తక్కువగా నమోదు చేసిన 23 మంది సిబ్బందికి ఎస్‌పీడీ ఆదేశాల మేరకు మెమోలు ఇచ్చారు. వీరిలో పార్ట్‌టైమ్ ఉపాధ్యాయులు (పీఆర్‌టీ) 20 మంది, సీఆర్‌పీలు ఇద్దరు, 2, ముగ్గురు ఐఈఆర్‌టీలు ఉన్నారు. వీరంతా కనిపించని విద్యార్థులను గుర్తించి వంద శాతం వివరాలు అంతర్జాలంలో అప్‌లోడ్ చేయాల్సి ఉంది. 2016-17లో ఏ తరగతి చదివారో తెలుసుకొని, వారి చరవాణి సంఖ్యతో సహా అన్ని వివరాలు త్వరలో సేకరించి ఏపీజీఈఆర్ యాప్‌లో పొందుపర్చాలని ఆదేశాలు ఇచ్చారు.

ఆధార్ గుర్తింపు సులభం

ప్రతి పాఠశాలకు యు-డైస్ కోడ్ పేరుతో ఒక గుర్తింపు సంఖ్యను కేటాయించారు. తరగతుల వారిగా విద్యార్థుల వివరాలు, వారి ఆధార్ సంఖ్యను కేటాయించడంతో ఎప్పటికప్పుడు పరిశీలించే అవకాశం ఉంది. ఒక పాఠశాల నుంచి మరో పాఠశాలకు మారుతున్న విషయం ప్రధానోపాధ్యాయుడికి తెలుస్తుంది. ఒక విద్యార్థి ఆధార్ సంఖ్యను అంతర్జాలంలో నమోదు చేయగానే ఆ విద్యార్థి ఎక్కడ, ఏ పాఠశాలల్లో ఏ తరగతిలో ఉన్నారో స్పష్టంగా తెలుసుకొనే వెసులుబాటు కల్పించారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ 2016లో నిర్వహించిన సాధికార గణనలో భాగంగా ఇంటింటికి తిరిగి కుటుంబాల వివరాలను నమోదు చేశారు. ఆ సమయంలోనే పిల్లల వివరాలను పొందుపర్చారు. గణన లెక్కలకు.. ఛైల్డ్‌ఇన్ఫోకు వ్యత్యాలు ఉండగా ప్రస్తుతం వీరంతా ఎక్కడ చదువుతున్నారో తెలియాల్సి ఉంది.

పొంతన కుదరదు

జిల్లాలో ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో ఒకటి నుంచి పదోతరగతి వరకు ఉన్న విద్యార్థుల వివరాలను ఉపాధ్యాయులు సమగ్రంగా నమోదు చేశామని చెబుతున్నారు. మైనార్టీ, స్వచ్ఛంద సంస్థలు, సేవాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన కొన్ని బోధనాలయాల్లోని విద్యార్థుల వివరాలను నమోదు చేశారా? లేదా? అన్నది స్పష్టంగా తెలియాల్సి ఉంది. ఆధార్ సంఖ్య లేని విద్యార్థులు అక్కడక్కడ ఉండటంతో వారి వివరాలను ఛైల్డ్ ఇన్ఫోలో పొందుపర్చడం కుదరడం లేదు. గడువు మించిపోతుందన్న తొందరలో ప్రజాసాధికార సిబ్బంది అవగాహన రాహిత్యంతో చేసిన పొరపాట్లు ఇందుకు కారణం కావచ్చని ఉపాధ్యాయులు అభిప్రాయపడుతున్నారు. వలసలు ఇతర కారణాలు కారణమా అన్నది తేలాల్సి ఉంది.

ఈనెల 17లోపు పూర్తిచేయాలి

– రామచంద్రారెడ్డి, ఎస్‌ఎస్‌ఏ పీఓ



ప్రజాసాధికార గణన, ఛైల్డ్‌ఇన్ఫో వివరాలకు మధ్య అంతరం ఉండటంతో క్షేత్రస్థాయి సిబ్బంది పునఃపరిశీలిస్తున్నారు. జాబితా నమోదు ఈనెల 17లోపు పూర్తిచేయాలని ఆదేశించాం. విధుల్లో నిర్లక్ష్యం వహించిన సిబ్బందికి ఇప్పటికే తాఖీదులు ఇచ్చాం. నిర్దేశిత సమయానికి జాబితా పూర్తిచేయకపోతే సిబ్బందిని తొలగించాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయి. గ్రామాల వారీగా ఉపాధ్యాయులు వారి వివరాలను, సేకరించిన జాబితాను యాప్‌లో పొందుపర్చాల్సి ఉంది.

సమష్టిగా సర్వతోముఖాభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి) భారత జాతి గౌరవాన్ని కాపాడాలన్నారు. అనంతరం ఆయా పాఠశాలల విద్యార్థుల దేశభక్తిగేయాలతో కూడిన నృత్య ప్రదర్శనలు అలరించాయి. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను కలిసిన కలెక్టర్ వారి యోగక్షేమాలు తెలుసుకొని, క్రీడాకారిణి జఫ్రీన్‌ను అభినందించారు. చివరగా ఉత్తమ సేవలందించిన 450 మంది ఉన్నతాధికారులకు, అధికారులకు, ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో పరిమిత సంఖ్యలో కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్పీ గోపీనాథ్ జెట్టి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి అనుపమ చక్రవర్తి, రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు గుడిసె క్రిష్ణమ్మ, జేసీ2 రామస్వామి, జడ్పీ సీఈఓ ఈశ్వర్, ఆర్డీవో హుస్సేన్‌సాహెబ్, కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ హరినాథ్‌రెడ్డి, అదనపు ఎస్పీలు షేక్ షావలి, వెంకటేష్ పాల్గొన్నారు.

నాటి ఆధిపత్యం వ్యక్తిదా? జెండాదా?

(మొదటిపేజీ తరువాయి) ఓ ప్రత్యేకత ఉందని.. పార్టీ జెండాల కంటే గ్రూపులకు ప్రాధాన్యం ఉందంటున్నారు. 2009 ఎన్నికల్లో నియోజకవర్గాల పునర్విభజన జరిగినప్పుడు గోస్పాడు నంద్యాల నియోజకవర్గంలో చేరింది. శిల్పా తెదేపాలో ఉన్నప్పుడు ఉన్న వర్గమే ఇప్పుడు వైకాపాకు వెళ్లిందని, కనుక గత మెజార్టీ భూమాకు అలానే ఈ మండలంలో వస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇలా పాత లెక్కలతో ప్రచార వ్యూహాలకు పదును పెడుతున్నారు. మండలాల్లోని 35 గ్రామ పంచాయతీల్లో అత్యధికంగా ఓటర్లున్న గ్రామాలపై మెజార్టీ మరింత పెంచుకునేందుకు పావులు కదుపుతున్నారు. గ్రామ ఓటర్లలో పట్టు కోసం ప్రయత్నాలు చేస్తుండటంతో ఇరు పార్టీలకు గెలుపు మలుపు ఎక్కడ ఉందో ఫలితాల వరకు వేచిచూడాల్సిందే.

ఎన్నికలు	ఓటర్లు మొత్తం	పోల్ అయినవి
2014 సాధారణ	2,42,768	1,73,151

పురుష ఓట్లు	మహిళల ఓట్లు	ఇతరులు	పోలింగ్‌శాతం
85,570	87,598	01	71.34%

రౌండ్లు	పోలింగ్ బూత్‌లు	మెజార్టీ	అభ్యర్థి
1	1-14	1360	భూమా
2	15-28	478	భూమా
3	29-42	1342	శిల్పా
4	43-56	1359	శిల్పా
5	57-69	754	శిల్పా
6	70-82	94	శిల్పా
7	83-96	1348	భూమా
8	97-110	983	భూమా
9	111-124	101	భూమా
10	125-136	20	శిల్పా
11	137-149	270	భూమా
12	150-163	1291	భూమా
13	164-177	758	భూమా
14	178-191	186	శిల్పా
15	192-205	573	శిల్పా
16	206-219	1041	భూమా
17	220-233	523	భూమా

దృష్టంతా ద్వితీయశ్రేణి నాయకులపైనే

(మొదటిపేజీ తరువాయి) కండువా కప్పుతున్నారు. దీంతో ఆ నాయకుడు ఏ పార్టీలో కొనసాగుతున్నాడో తెలియని అయోమయ పరిస్థితి అనుచరులదవుతోంది. గత నెలలో నూనెపల్లెకు చెందిన ఓ మాజీ కౌన్సిలరు నాలుగురోజుల వ్యవధిలోనే తెదేపా, వైకాపాల్లోకి రెండుసార్లు మారారు. ఆదివారం కీలకమైన ఓ మైనార్టీ నేతకు ఓ పార్టీ కండువా కప్పితే మంగళవారం మరో పార్టీ అధినేతే ఆ నేత ఇంట్లో వాలిపోయారు. రైల్వేస్టేషన్ ప్రాంతంలో ఓ కౌన్సిలరు బంధువు అటూఇటూ రెండుసార్లు మారారు. ఇక అధికార పార్టీలో కొనసాగుతున్న ఒక కౌన్సిలరు రెండు నెలల క్రితం ప్రతిపక్ష పార్టీలో చేరారు. తిరిగి మళ్లీ అధికార పార్టీలోకి వచ్చారు. మళ్లీ మరో పార్టీలో చేరారు. కారణమేమంటే తమను కిడ్నాప్ చేశారని చెప్పి కాసేపటికే నాలుక కరచుకున్నారు. పార్టీ మారితే పట్టింపు ఉండదులే అన్న భావంతో ద్వితీయశ్రేణి నాయకులతోపాటు వారి అనుచరులు కూడా పార్టీల నుంచి తమకందే లబ్ధిని బట్టి కండువాలు మార్చేస్తున్నారు. మరికొందరైతే ఇతర నియోజకవర్గాల కార్యకర్తలను చూపి వారికి కండువాలు వేయించి వారంతా తమ అనుచర వర్గంగా చెప్పుకొంటున్నారు. ఇక సామాజికవర్గాల వారీగా ఏర్పాటు చేస్తోన్న ఆత్మీయ సమావేశాల్లో ఏ పార్టీ సమావేశం పెడితే ఆ పార్టీ తరపున కండువా వేసుకునే విచిత్ర వైఖరి కొందరిలో నెలకొంది. దీన్ని చూసి అనుచర వర్గమే అవాక్కవుతోంది. కీలకమైన, ఎక్కువ ఓట్లను ప్రభావితం చేసే ద్వితీయ శ్రేణి నాయకుడు ఒకసారి వస్తే మరోసారి వేరే పార్టీలోకి వెళ్లాలంటే ఎంతో మథనపడతారు. నంద్యాలలో మాత్రం తమంతట తాము ద్వితీయ శ్రేణి నాయకులుగా చెప్పుకొంటూ నాయకుల నుంచి గిట్టుబాటయ్యే అవసరాన్ని బట్టి పార్టీలు మారుతున్నారు. దీంతో ఈ కప్పదాట్లను చూసి ప్రజలే గుసగుసలాడుకుంటున్నారు.

బురద దాటితేనే గెలుపు తీరం చేరేది



చాబోలు గ్రామంలో ఉన్న బురదను దాటుతున్న భూమా బ్రహ్మానందరెడ్డి

పాదయాత్ర పరిసమాప్తం



పట్టణంలో ప్రచారం చేస్తున్న పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి

మామయ్య గెలుపునకు మాటివ్వు



ప్రచారం చేస్తున్న శిల్పా కోడలు నాగినిరెడ్డి

మా సత్తా ఎంటో 'చెప్పు'తాం



ప్రచారం ప్రారంభిస్తున్న ఎమ్మార్పీఎస్ అభ్యర్థి నరసింహులు మాదిగ

ఆకలి పోరు.. హోటళ్ల జోరు

- ఉప ఎన్నికలకు కిక్కిరిసిపోతున్న సముదాయాలు
- గంటల తరబడి నిల్చుండి తినాల్సిన పరిస్థితి



నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికల సందర్భంగా పట్టణంలోని హోటళ్లలో ఉదయం అల్పాహారం నుంచి మధ్యాహ్నం భోజనం



వరకు రద్దీగా కిటకిటలాడుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా రాజకీయ నాయకులతోపాటు కార్యకర్తలు, కుల సంఘాల నాయకులు, అధ్యక్ష, కార్యదర్శులు భారీ ఎత్తున దూర ప్రాంతాల నుంచి వచ్చారు. నిత్యం పట్టణానికి వచ్చే ప్రజల కంటే 50 శాతానికిపైగా ప్రజలు ఇక్కడ కనిపిస్తున్నారు. దాంతో హోటళ్లలో టిఫిన్స్, భోజనాల కోసం ఎగబడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. నంద్యాలలో డబ్బులు పెట్టినా భోజనం దొరకడం కష్టంగా మారింది.

పట్టణంలో 30 ప్రధాన హోటళ్లు, 20 బిర్యానీ, 15 కుపైగా చిన్న చిన్న భోజన హోటళ్లు ఉన్నప్పటికీ ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలకు భోజనం సరైన సమయానికి దొరకడం లేదు. ఉప ఎన్నికల ముందు 100 భోజనాలు కూడా అమ్మకంకాని హోటళ్లలో ప్రస్తుతం 200 భోజనాలు పోతున్నాయి. నంద్యాలలో ఒక రోజుకు రూ.7 వేలు కూడా ఆదాయం రాని హోటళ్లలో ఇప్పుడు రూ.15 వేలు వరకు వస్తోంది. మరికొన్ని పెద్ద హోటళ్లలో రూ.లక్ష నుంచి రూ.3 లక్షలకుపైగా ఆదాయం వస్తున్నట్లు సమాచారం. కొంత మంది రాజకీయ నాయకులు వంటలు చేయించి భోజనాలు పెట్టించడంతో రద్దీ కొద్ది మేరకు తగ్గిందని కార్యకర్తలు చెబుతున్నారు.


ప్రత్యేకంగా పార్శిళ్లు

కేవలం ఉప ఎన్నికల కోసం వచ్చిన పోలీసు, రెవెన్యూ, ఎన్నికల సిబ్బందికి కొన్ని హోటళ్ల నుంచి ప్రత్యేకంగా పార్శిళ్లు తీసుకెళ్తున్నారు. రాజకీయ నాయకులు ఒకే లాడ్జీల్లో ఉన్నచోట, అపార్టుమెంట్లలో ఉన్న చోటకు హోటళ్లలో భోజనం, టిఫిన్ తయారు చేసి నేరుగా వారు ఉన్నచోటుకు చేర్చుతున్నారు. దీంతో బయట హోటళ్లలో రద్దీ కొద్దిగా తగ్గింది. ఇది ఇలా ఉండగా, వ్యాపారులు, సామాన్య ప్రజలు గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఉంది.

రద్దీగా బిర్యానీ పాయింట్లు

ఎక్కువగా శ్రావణ మాసంలో బిర్యానీ హోటళ్లు ఖాళీగా ఉంటాయి. కానీ నంద్యాలలో ఉప ఎన్నిక జరుగుతుండటంతో రద్దీతో కిటకిటలాడుతున్నాయి. పట్టణంలో ఎన్నడూ లేని విధంగా బిర్యానీ హోటళ్లు రూ.2 లక్షల వరకు ఆదాయాన్ని ఆర్జిస్తున్నాయి. పట్టణంలో బిర్యానీ హోటళ్లు సుమారు 15 ఉన్నాయి. ప్రధాన నాయకుల ప్రచారాల కోసం బిర్యానీ ప్యాకెట్లు వందల సంఖ్యలో తీసుకెళ్తున్నారు. ప్రచారంలో పాల్గొంటున్న నాయకులు, సిబ్బందికి, కార్యకర్తలకు అందజేస్తున్నారు. దాంతో బిర్యానీ హోటళ్లు కిటకిటలాడుతున్నాయి. మొత్తంగా హోటళ్ల యజమానులకు ఉప ఎన్నికలు కాసులు కురిపిస్తున్నాయి.

'ప్రతిభ'తో ఆకట్టుకునేలా



ప్రచారంలో పాల్గొన్న భూమా బ్రహ్మానందరెడ్డి సతీమణి ప్రతిభారెడ్డి

చిన్నతనంలోనే సైకిల్ ఎక్కాడు



సైకిల్‌పై ప్రచారం చేస్తున్న చిన్నారులు

ఈ అభిమానం.. పోలింగ్‌కు వచ్చేనా



జగన్‌కు రాఖీ కడుతున్న మహిళ

టీజీ.. గెలుపు వీజీ



వీధుల్లో ప్రచారంలో పాల్గొన్న టీజీ వెంకటేశ్

మా ఆయన్ని గెలిపించండి



యాళ్లూరులో ప్రచారం చేస్తున్న శిల్పా సతీమణి

రాజ్యాధికారం రావాలని...



నంద్యాల పురపాలక కార్యాలయ సమీపంలో ప్రచారం నిర్వహిస్తున్న రాజ్యాధికార పార్టీ అభ్యర్థి వల్లిగట్ల రెడ్డప్ప

'కర్ర'కారుల విన్యాసం



తెదేపా ప్రచారంలో కర్ర విన్యాసం చేస్తున్న బాలుడు

తండ్రికి తనయ మద్దతు



మహిళను ఓటు అడుగుతున్న శిల్పా

హైటెక్.. కావాలి లక్



డిజిటల్ తెర ఏర్పాటు చేసి తెదేపా ప్రచారం

శ్రీశైలం

నిత్యావసర వస్తువుల ధరలు (కిలో రూ.లలో)

ఆత్మకూరు పట్టణం: సోనామసూరి బియ్యం 52, జొన్నలు 27, పామాయిల్ 64, వేరు శనగ నూనె 110, చక్కెర, 52, కందిబేడలు 58, తాండూరు బేడలు 70, శనగబేడలు 90, ఉప్మారవ్వ 40, బాంబేరవ్వ 38, మైదాపిండి 32, గోధుమపిండి 28, పప్పులు 90, వేరుశనగ విత్తనాలు 100, బెల్లం 54, కొబ్బెర 160, ధనియాలు 140, చింతపండు 160, వెల్లుల్లి 80, మినప బేడలు 100.

వయోజనులకు పలకల పంపిణీ

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైలంలోని ఎస్సీ కాలనీ వయోజనులకు మంగళవారం దళితసేన సంఘం తరపున పలకలను పంపిణీ చేశారు. వయోజనుల్లో అక్షరాస్యతతో జీవితాల్లో వెలుగులు నింపుకోవాలని సంఘం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో దళితసేన నాయకులు వి.లక్ష్మయ్య, నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు డేవిడ్,డి. లాజర్, కిరణ్, యాకోబ్ తదితరులు పాల్గొన్నారు.


శ్రీశైలం ఎఫ్ఆర్వోకు ప్రశంసా పత్రం అందజేస్తున్న ఎఫ్‌డీ శంకరన్


బండి ఆత్మకూరులో నృత్యం చేస్తున్న పాఠశాల విద్యార్థులు


ఆత్మకూరు: జెండా వందనంలో మెప్మా మహిళలు, ఇతరులు


ఆత్మకూరు: భరత మాత వేషధారణలో విద్యార్థిని

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా


ఆత్మకూరు: జెండా ఆవిష్కరిస్తున్న కమిషనర్ రమేష్‌బాబు

ఆత్మకూరు పట్టణం, గ్రామీణ, న్యూస్‌టుడే: జనం మది నిండుగా దేశభక్తిని నింపుకుని పల్లెపల్లెన తివర్ణ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకొన్నారు. ఆత్మకూరు నగర పంచాయతీలో కమిషనర్ రమేష్‌బాబు, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు రాజశేఖర్‌బాబు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శశికళ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రధానాచార్యులు మధుశేఖర్, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పర్యావరణ ప్రేమికులు వెంకటసుబ్బయ్య ఆచారి, బాలికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని సుమతి, అటవీ శాఖ కార్యాలయాల్లో రేంజర్లు, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. మెప్మా కార్యాలయంలో కమిషనరు రమేష్‌బాబు జెండా ఎగురవేశారు. అబ్కారీశాఖ కార్యాలయంలో సీఐ జానకిరాం, ఆర్టీసీ డిపోలో శ్యాంసుందర్, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు రాజశేఖర్‌బాబు, ఎస్సీ, ఎస్టీ వసతిగృహాల్లో సంరక్షకులు శ్రీరాములు, సుధారాణి, ఏఎస్‌డబ్ల్యూఓ శ్రీరామచంద్రుడులు జెండా ఎగురవేశారు. షరాఫ్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు ఎం.ఎ.రషీదుతో పాటు వ్యాపారులు జెండా వందనం చేశారు.

శ్రీశైలం: శ్రీశైల మహాక్షేత్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మంగళవారం గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు


ఆత్మకూరు: బాలికోన్నత పాఠశాల విద్యార్థినుల ర్యాలీ

సోమశేఖర్, ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు విజయకుమార్‌లు జండాను ఎగుర వేశారు.

శ్రీశైలం ఆలయం: శ్రీశైలంలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో మంగళవారం స్వాతంత్ర్యదినోత్సవ వేడుక జరిగింది. విశ్వవిద్యాలయ పీఠాధిపతి పి. చెన్నారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బండి ఆత్మకూరు: మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు సుధాకర్, పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ విష్ణునారాయణ, ఆయా కార్యాలయాలు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, అధికారులు జెండాను ఎగురవేశారు. తర్వాత విద్యార్థులు జాతీయ గీతాలు, నృత్యాలతో అలరించారు.


మహానంది: జెండాలతో

సున్నిపెంట: స్థానికంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థలు, బ్యాంకులు, పోస్టాఫీస్ తదితర చోట్ల సంబంధిత బాధ్యులు జాతీయ జెండాను ఎగురవేసి మిఠాయిలు పంచారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అంబరాన్నంటాయి. అటవీ శాఖలో ఉత్తమ విధులు నిర్వహించిన శ్రీశైలం ఎఫ్ఆర్వో జయరాములు తదితరులకు అటవీశాఖ సంచాలకులు శంకరన్ ప్రశంసా పత్రాలు అందజేశారు.

సున్నిపెంట సర్కిల్: కొమరం భీమ్ ఆధ్వర్యంలో హఠకేశ్వరం వద్ద వీటీడీఏ కార్యదర్శి భూమని జెండాలమ్మ జెండాను ఆవిష్కరించారు. అమరవీరులకు నివాళి అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఐటీడీఏ ప్రధాన కార్యాలయంలో ప్రాజెక్టు అధికారి జె.వి.మురళి మహాత్మాగాంధీ, అంబేడ్కర్, చెంచులక్ష్మి విగ్రహాలకు పూలమాలలు వేసి జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసులు, నీటి పారుదలశాఖ కార్యాలయంలో ఎస్ఈ మల్లికార్జున, శ్రీశైలం టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో సీఐ శ్రీనివాసమూర్తి జాతీయ జెండాను ఎగురవేశారు.

వెలుగోడు: ప్రతి ఒక్కరూ పిల్లలను బాగా చదివించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని వక్తలు పేర్కొన్నారు. మంగళవారం వెలుగోడు పట్టణంతో పాటు మండలంలోని అయా గ్రామాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు తులసీనాయక్, ఎమ్పీడీవో కార్యాలయంలో ఎమ్పీడీవో శివనాగప్రసాద్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మార్సీలో ఎంఈఓ బ్రహ్మం నాయక్, గాంధీ విగ్రహం వద్ద విశ్రాంత ఉపాధ్యాయుడు స్వామిరెడ్డి, గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈఓ నాగరాజు జెండాలను ఆవిష్కరించారు. పలు పాఠశాలల్లో నిర్వహించిన పలు కార్యక్రమాలలో చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.


ఆత్మకూరు: బాలురోన్నత పాఠశాల విద్యార్థుల ప్రదర్శన

మహానంది: మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, పంచాయతీల్లో జెండా ఎగురవేశారు. సంబంధిత బాధ్యులు జెండా ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవం ప్రాముఖ్యతను తెలియజేశారు. మిఠాయిలు పంచిపెట్టారు.


సున్నిపెంట: మహాత్మాగాంధీకి పూలమాల వేస్తున్న పీవో మురళి


వెలుగోడు: జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దారు తులసీనాయక్


శ్రీశైలం: ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో..


మహానంది: జెండా ఆవిష్కరిస్తూ..

గ్రామీణ విద్యార్థులు పరిశోధనా రంగాలకు ఎంపిక కావాలి

తిమ్మాపురం (మహానంది), న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు పరిశోధనా రంగాల్లోకి రావాలని ఇక్రిశాట్ విశ్రాంత శాస్త్రవేత్త పెద్ది మహానందిరెడ్డి సూచించారు. యం.తిమ్మాపురం గ్రామంలోని ఆదర్శ పాఠశాల నుంచి ట్రిపుల్ ఐటీకి ఎంపికైన ముగ్గురు విద్యార్థులకు, పదిలో ప్రతిభను చూపిన విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ మనిషిలో సూక్ష్మగ్రాహ్యత, భావ వ్యక్తీకరణ, హాస్యచతురత, ప్రతిభను ప్రోత్సహించే సహృదయత ఉండాలన్నారు. విద్య, ఉపాధి రంగాల్లో ప్రతిభను కనబరిచేందుకు క్రమశిక్షణ కలిగిన జీవన చక్రం ఆదర్శప్రాయంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానాచారిణి ఫర్హానాబేగం, ఉపప్రధానాచార్యులు టీఎం దాస్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.


ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులతో ఇక్రిశాట్ విశ్రాంత శాస్త్రవేత్త పెద్దిమహానందిరెడ్డి

ఆనందోత్సాహాలతో కృష్ణాష్టమి వేడుక

ఆత్మకూరు గ్రామీణ, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కరివేన గ్రామం, పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఆనందోత్సాహాలతో నిర్వహించారు. కరివేనలో ఉదయం నుంచి శ్రీకృష్ణ పూజ, అన్నదానం, సాయంత్రం రథోత్సవం, ఉట్టికొట్టే కార్యక్రమం జరిగాయి. గోపికా కృష్ణుల వేషధారణలో చిన్నారులు అలరించారు. పల్లకిలో ఉట్టిని ఊరేగింపుగా తెచ్చి వెంకటేశ్వరాలయం ముంగిట ఏర్పాటు చేశారు. రాత్రి ఉట్టికొట్టే కార్యక్రమం ఆనందోత్సాహాల నడుమ పూర్తిచేశారు.

సున్నిపెంట సర్కిల్: స్థానిక సరస్వతి శిశు మందిర్ స్కూల్‌లో అఖిల భారత యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు జరిగాయి. మండల అధ్యక్షుడు వేణుగోపాలకృష్ణ పర్యవేక్షణలో గీతాపారాయణ, గోపూజ చేశారు. ఆపై కోలాటాలు, ఉట్టి మహోత్సవం జరిగాయి.


కరివేనలో ఉత్సవ విగ్రహంతో ఊరేగింపులో పాల్గొన్న భక్తులు


ఉట్టి కొట్టే కార్యక్రమం తిలకిస్తున్న ప్రజలు

శ్రీశైలం

విజేత విజయుడు

తిమ్మాపురం (మహానంది), న్యూస్‌టుడే: మహానంది మండల కేంద్రం యం.తిమ్మాపురంలోని శివ రామాలయాల వద్ద మంగళవారం కృష్ణాష్టమిని పురస్కరించుకొని గ్రామస్థులు ఉట్టి ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ పోటీల్లో గ్రామానికి చెందిన పగడాల విజయుడు విజయం సాధించారు. పోటీలో 11 మంది పాల్గొన్నారు. విజేతకు నగదు బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

లక్ష్మీరంగ: నేనే రాజు నేనే మంత్రి, **రంగమహల్:** జయ జానకి నాయక, **షిర్డీసాయి:** లై



గరుడ నందీశ్వరాలయ

ధ్వజప్రతిష్ఠోత్సవాలు ప్రారంభం

మహానంది, న్యూస్‌టుడే: సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మహానందిలో అంతర్భాగంగా, నవనంది పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా విరాజిల్లుతున్న గరుడనందీశ్వరాలయానికి నూతన ధ్వజాన్ని ప్రతిష్ఠించడానికి మంగళవారం వేదపండితులు రవిశంకర అవధాని నేతృత్వంలో వేదోక్తంగా పూజలు ప్రారంభమయ్యాయి. మూలమూర్తులకు విశేష అభిషేకాలను, అమ్మవారికి అర్చనలు, అనుజ్ఞ, విఘ్నేశ్వర పూజలు చేశారు. అనంతరం యాగశాలలో గోపూజ, పుణ్యహావాచనం, గణపతి, నవగ్రహ హోమం, ధనపూజలు చేశారు. దాతలు గుంటూరు జిల్లా తెనాలికి చెందిన భగద్‌దత్తు శ్రీవాణి దంపతులు సమకూర్చిన నూతన ధ్వజాన్ని భక్తులు శివనామస్మరణతో మోసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండలి ఛైర్మన్ పాణ్యం ప్రసాదరావు, ఈవో చంద్రశేఖరరెడ్డి, పలువురు భక్తులు పాల్గొన్నారు.



మహానంది ప్రధాన ఆలయం వద్ద నుంచి ధ్వజాన్ని మోసుకొస్తున్న భక్తులు

నాటుసారా పట్టివేత

పాములపాడు, న్యూస్‌టుడే: నాటుసారా తీసుకొస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్సై సుధాకరరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సిద్దాపురం నుంచి వెంకటయ్య ద్విచక్రవాహనంపై 20 లీటర్ల నాటుసారా తీసుకుని వస్తున్నాడని, ఆ సమయంలో పట్టుకొని అరెస్టు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఆధ్యాత్మిక సంస్కారానికి వేదిక 'గుడి'

తిమ్మాపురం (మహానంది), న్యూస్‌టుడే: గుడి ఆధ్యాత్మిక సంస్కారాన్ని నేర్పుతుందని అర్చకులు విద్యాసాగర్ అన్నారు. శ్రావణ మాసం మంగళవారం సందర్భంగా మహానంది మండల కేంద్రం యం. తిమ్మాపురంలో అంకాళపరమేశ్వరీదేవి అమ్మవారికి విశేష పూజలు జరిగాయి. ఈ క్రమంలోనే స్థానికులైన పులిబండ్ల లక్ష్మయ్య, జ్యోతి దంపతులు 15 తులాల వెండి చెంబును విరాళంగా అందజేశారు.



అంకాళ పరమేశ్వరీ అమ్మవారికి విరాళంగా వెండిచెంబును అందజేస్తున్న దాతలు



ఉత్తమ డ్రైవర్‌గా అవార్డును అందుకుంటున్న మౌలాలి

ఉత్తమ డ్రైవర్‌గా మౌలాలి

మహానందిఫారం (మహానంది): మహానంది మండలం మహానందిఫారంలోని ఆచార్య ఎన్‌జీరంగా వ్యవసాయ కళాశాలలో వాహన చోదకుడిగా పనిచేస్తున్న మౌలాలి ఉత్తమ డ్రైవరుగా అవార్డు అందుకొన్నారు. మంగళవారం ఆయనకు కళాశాల డీన్, ప్రధానాచార్యులు బాలగురువయ్య, ఏఓ సాంబశివుడు, అధ్యాపక, విద్యార్థి బృందాలు అభినందనలు తెలిపాయి.

పశు సంచారం.. ప్రమాదకరం

- కోతులు, కుక్కలు, పందుల స్వైరవిహారం
- నడిరోడ్డుపై ఆవుల సంచారంతో ప్రమాదాలు



రోడ్డుపైనే సంచారం

పట్టణానికి చెందిన కొంత మంది వ్యాపారులు, ప్రైవేటు వ్యక్తులు తమ ఆవులను రోడ్డుపైకి వదులుతున్నారు. నంద్యాల మలుపు, పోలీసు స్టేషను, గౌడు కేంద్రం, ఎంపీడీవో కార్యాలయం ప్రదేశాల్లో కర్నూలు- గుంటూరు ప్రధాన రహదారిపైనే ఆవులు సంచరిస్తున్నాయి. ఉదయం, రాత్రి వేళల్లో వాహనాల రద్దీ అధికంగా ఉంటుంది. ఆవులు అడ్డంగా ఉండటంతో ద్విచక్ర వాహనదారులు, సైకిళ్లపై వెళ్లేవారు కిందపడుతున్నారు. గత ఏడాది పుష్కరాల సందర్భంగా పోలీసులు కల్పించుకుని పశువుల యజమానులను హెచ్చరించి రహదారిపై సంచరించకుండా చేశారు. పశువుల సంచారాన్ని ఎవరూ పట్టించుకోకపోవటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఆత్మకూరు నగర పంచాయతీగా మారినా పశువులు, కుక్కలు, పందులు, కోతుల బెడద తప్పటం లేదు. పట్టణంలోని ప్రతి వీధి, కాలనీ, ప్రాంతం.. తేడాలేకుండా సంచరిస్తున్న వీటితో ప్రజలు సతమతమవుతూనే ఉన్నారు. తమ కష్టం అధికారులు, ప్రజాప్రతినిధులు విన్నవించినా ప్రయోజనం ఉండటం లేదు. కాలనీల్లో చిన్న పిల్లలు, మహిళలపై కుక్కలు దాడులకు దిగుతున్నాయి.

చెత్త కుప్పలు, దిబ్బలపై పందులు సంచరిస్తూ మరింత అపరిశుభ్రం చేస్తున్నాయి. నడిరోడ్డుపై ప్రైవేటు వ్యక్తులకు చెందిన ఆవులు నిద్రించటం వల్ల వాహన ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వీటి నుంచి ప్రజలను కాపాడాల్సిన నగర పంచాయతీ, పోలీసుశాఖ అధికారులు పట్టించుకోవటం లేదు.

జనావాసాల నడుమే..

ఆత్మకూరులో పందుల స్వైరవిహారం అధికంగా ఉంది. పట్టణంలోని ప్రతి వీధిలో పందుల బెడద అధికంగా ఉంది. కాలనీల్లో అపరిశుభ్రంగా ఉన్న ప్రదేశాలు, చెత్తకుప్పలు, ఖాళీ ప్రదేశాల్లో అధికంగా సంచరిస్తున్నాయి. ఏకలవ్యనగర్, ఎరుకలిగేరిలో పందుల పెంపకందారులున్నారు. పందుల పెంపకందారులకు పునరావాసం కల్పించాల్సిందిగా ప్రభుత్వం సూచించింది. పందులను పట్టణ శివారులో పెంచుకోవటానికి స్థలం చూపించాలి. ఎస్టీ కార్పొరేషన్ ద్వారా రుణ వసతి కల్పించాలి. వర్షాకాలం కావటంతో పందుల సంచారం వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా మారుతూ రోగాలకు కారణమవుతున్నాయి.

కుక్కలు, కోతుల బెడద

నగర పంచాయతీలో కుక్కలు, కోతుల బెడద అధికంగా ఉంది. కొత్తపేట, పెద్ద కబేళా, సంతమార్కెట్, ఖిల్లావీధి, లింగాయత్‌వీధి, కిషన్‌సింగ్‌వీధి, రహమ్మత్‌నగర్, గరీబ్‌నగర్, అర్బన్‌కాలనీ, గొల్లపేట, వడ్లపేట ప్రాంతాల్లో కుక్కలు, కోతులు అధికంగా సంచరిస్తున్నాయి. వీధుల్లో తిరుగుతున్న చిన్న పిల్లలను కరుస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. రాత్రి వేళల్లో గుంపులు గుంపులుగా తిరుగటం, బిగ్గరగా అరవటం చేస్తున్నాయి. గుంపులు గుంపులుగా సంచరిస్తుండటం వల్ల ప్రజలు భయపడుతున్నారు. కోతుల బెడద మరింత అధికమైంది. దుకాణాలు, పండ్లతో వచ్చే చిన్న పిల్లలు, మహిళలపై దాడులకు దిగుతున్నాయి. 2012 సంవత్సరంలో కుక్కలు, కోతులను పట్టుకొని అడవిలో విడిచారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు వీటి నియంత్రణపై దృష్టిసారించలేదు.



ఆవుల సంచారం ఇబ్బందికరం

-కలిముల్లా, కొత్తపేట



ప్రధాన రహదారితో పాటు దుకాణాల వద్ద ఆవులు సంచరిస్తున్నాయి. రాత్రి వేళల్లో దుకాణం మెట్లపై నిద్రిస్తున్నాయి. పేడ వేయటం వల్ల దుర్గంధం వెదజల్లుతోంది. అధికారులు ఆవుల యజమానులను హెచ్చరించి ఆవులను తీసుకువెళ్లేలా కృషి చేయాలి. రహదారి మధ్యలో పడుకోవటం, నిలవటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి.

పందులతో రోగాలు

-మౌలిబాషా, ఆత్మకూరు



పందుల సంచారం విపరీతంగా ఉంది. చెత్త కుప్పలు, దిబ్బల్లో సంచరిస్తున్నాయి. వర్షాకాలం కావటంతో పరిసరాలు బురదమయమవుతున్నాయి. పందుల సంచారంతో అపరిశుభ్రమైన ప్రాంతాల్లో పందులు తిరగటం, ఆవాసం ఏర్పాటు చేసుకుంటున్నాయి. మందలు మందలుగా తిరగటం వల్ల చిన్న పిల్లలు భయపడుతున్నారు. పందుల పెంపకందారులు పట్టించుకోవటం లేదు.

పునరావాసం కల్పిస్తాం

-రమేష్‌బాబు, కమిషనరు



పందులను పట్టణ శివారుల్లో పెంచుకోవాల్సిందిగా సూచించాం. పందుల యజమానులకు ఎస్టీ కార్పొరేషన్ రుణాల్లో లబ్ధిదారులుగా చేర్చాం. రుణం వచ్చిన వెంటనే పునరావాసం ఏర్పాటు చేసుకోవాలి. కుక్కలు, కోతుల నివారణ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాం.



జాతీయ జెండాలతో బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్న ఏబీవీపీ నాయకులు

చిన్నతనం నుంచే జాతీయ భావాలను పెంపొందించాలి

వెలుగోడు, న్యూస్‌టుడే: చిన్నతనం నుంచే జాతీయ భావాలను పెంపొందించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నూలు నాగేశ్వరరావు, ఉపాధ్యాయ సంఘం నాయకులు కృష్ణార్జునరెడ్డిలు అన్నారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాలతో పట్టణంలోని పురవీధుల గుండా ద్విచక్రవాహనాల ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో నవీన్, పార్థసారధి, రాజశేఖర్‌రెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

ఎడాపెడా దోపిడీ.. అడిగేదెవరని?

◆ ఇష్టకామేశ్వరీ ఆలయ ప్రయాణానికి అధిక రుసుం వసూలు ◆ శ్రీశైలంలో ఆందోళనకు దిగిన భక్తులు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: ఇష్టకామేశ్వరీ ఆలయానికి వెళ్లాలంటే నిలువు దోపిడీకి గురవుతున్నామంటూ భక్తులు సోమవారం శ్రీశైలంలో ఆందోళనకు దిగారు. నంది సర్కిల్ సమీపంలోని కార్ పార్కింగ్ ప్రదేశం వద్ద జీపు యాజమానులు, సంఘాల తీరుకు నిరసన వ్యక్తం చేశారు. వరుస సెలవు రోజులు కావడంతో జీపు ప్రయాణానికి దిమ్మ తిరిగేలా డబ్బులు వసూలు చేస్తున్నారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీశైలం నుంచి దాదాపు 25 కిలోమీటర్లు ప్రయాణించి ఇష్టకామేశ్వరి ఆలయానికి చేరుకోవాల్సి ఉంటుంది. ఇందులోనే 10 కిలోమీటర్లు దట్టమైన నల్లమల అడవిలో ప్రయాణించాల్సి ఉంటుంది. ఇక్కడికి కేవలం ప్రైవేటు జీపులు మాత్రమే నడుస్తున్నాయి. ఒక్కో ప్రయాణికుడి వద్ద నుంచి సాధారణంగా రూ.770 వసూలు చేస్తుంటారు. గత 3 రోజుల నుంచి ఒక్కో ప్రయాణికుడి వద్ద రూ.1000 నుంచి రూ.1500 వరకు వసూలు చేస్తున్నారని పలువురు ఆరోపించారు. ఇష్టకామేశ్వరి ఆలయానికి వెళ్లేందుకు పార్కింగ్ ప్రదేశం వద్దకు వచ్చి జీపు నిర్వాహకులను సంప్రదిస్తే ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ముందస్తుగా బుకింగ్ చేసుకున్నారంటూ జీపు సంఘాల వారు జారీ చేసిన స్లిప్పులు ఉన్నవారికే అనుమతి ఇస్తున్నారని, ఇది అన్యాయమని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గంటల తరబడి వేచి ఉండేవారిని కాదని సంఘాలు చెప్పిన వారికే స్లిప్పులు ఇవ్వడం దారుణమని వాపోయారు. జీపు నిర్వాహకులు, సంఘాల నాయకులను ప్రయాణికులు నిలదీశారు. ఒక్కో భక్తుడి నుంచి ఎంత రుసుం తీసుకోవాలి? ఎన్ని జీపులు నడుపుతారు? సమయం వంటి వివరాలు బోర్డుల్లో చూపకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇది తెలిసి అక్కడికి చేరుకున్న ఒకటో పట్టణ పోలీసులు సమస్య పరిష్కారానికి తమవంతు చర్యలు తీసుకుంటామని బాధితులను శాంతింపజేశారు. దీనిపై అటవీశాఖ అధికారులు జోక్యం చేసుకొని పర్యటకులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రయాణికులు డిమాండ్ చేశారు.



శ్రీశైలంలో ఆందోళన చేస్తున్న భక్తులు



నిరసన వ్యక్తం చేస్తున్న భక్తులకు సర్ది చెబుతున్న శ్రీశైలం పోలీసులు



ఇబ్బంది పెడుతున్నారు - రాజారాం, భక్తుడు

ఒక్క మనిషికి రూ.1000 ఇస్తే జీపు ఎక్కండి, లేదంటే ఎక్కొద్దని చెబుతున్నారు. సత్రాల్లోనే ముందస్తుగా బుకింగ్ చేసుకుంటున్నారు. అవి నిలిచేచోటుకు వచ్చే మాలాంటి వారిని పట్టించుకోవడం లేదు. ఇదెంతవరకు న్యాయం.



వాహనాల్లో ఎక్కించుకొని దించేస్తున్నారు - విజయలక్ష్మి, హైదరాబాద్

మేం మూడు జీపులు మారాల్సి వచ్చింది. వాహనాల్లో ఎక్కించుకొని దించేశారు. మూడు రోజుల నుంచి చూస్తున్నాం. రూ.1,500 వరకు ఇస్తేనే తీసుకెళ్తున్నారని తెలుస్తోంది. గంటల తరబడి వేచి ఉంటున్న మాలాంటివారిని జీపు నిర్వాహకులు పట్టించుకోవడం లేదు.



పదింటికే అనుమతి ఉంది - మలిక్షవలి, జీపు సంఘం అధ్యక్షుడు

ఇష్టకామేశ్వరి ఆలయానికి వెళ్లడానికి రోజుకు పది జీపులకే అనుమతి ఉంది. మరో అయిదు జీపులు నడుపుకోవడానికి అనుమతి కోరుతున్నాం. భక్తుల రద్దీ సమయాల్లో ఇటువంటి సమస్యలు తలెత్తుతున్నాయి. నిర్ణీత సొమ్మునే తీసుకొంటున్నాం. అధిక రుసుం వసూలు చేయడం లేదు.

నంద్యాల ఉప ఎన్నికకు యాప్

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నిక 2017 యాప్‌ను మంగళవారం స్థానిక పోలీసు కార్యాలయంలో ఎస్పీ గోపీనాథ్‌జెట్టి ఆవిష్కరించారు. ఏప్రాంతంలో ఓ ఘటన జరిగినా ఇందులో చిత్రాలతో సహా అప్‌లోడ్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. సమాచారం నేరుగా కంట్రోల్‌రూంకి చేరుతుందన్నారు. యాప్‌ను గూగుల్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఆయన వెల్లడించారు. ప్రతి పోలింగ్ బూత్ వద్ద బాడీవార్మ్ కెమెరాలు ఏర్పాటు చేయటంతోపాటు సీసీ కెమెరాలు, డ్రోన్‌లు ఏర్పాటు చేస్తున్నామని, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉంటామన్నారు. యాప్‌పై సందేహాలు ఉంటే 99666 12718 చరవాణికి ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు షేక్‌షావలి, వెంకటేష్, డీఎస్పీలు, ఇ-కాప్ ఇన్‌ఛార్జి రాఘవరెడ్డి, సభ్యులు షేక్‌మహ్మద్, సందీప్, తులసీలు పాల్గొన్నారు.



యాప్ ఆవిష్కరిస్తున్న ఎస్పీ గోపినాథ్‌జెట్టి

భక్తుడు సంతోషిస్తేనే..

భగవంతుడు ఆనందిస్తాడు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల క్షేత్రాన్ని దర్శించుకొనేందుకు వచ్చే భక్తులను అతిథులుగా పరిగణించాలని సిబ్బందికి దేవస్థానం ఈవో ఎన్.భరత్‌గుప్తా తెలిపారు. భక్తుడు సంతోషిస్తేనే భగవంతుడు ఆనందిస్తాడని ఈవో అభిప్రాయపడ్డారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పరిపాలనా భవనం వద్ద ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముందుగా జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి నివాళి అర్పించి జాతీయ గీతాలాపన చేశారు. గత ఏడాది కాలంలో దేవస్థానం ప్రగతి, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, సాంకేతిక, ఆధునిక మార్పులను ఈవో వివరించారు. దేవస్థానం ఆగమపాఠశాలలో చదువుకొని అధిక మార్కులు సాధించిన 10 మంది విద్యార్థులకు నగదు పురస్కారం, ప్రశంసాపత్రాలను అందజేసి అభినందించారు.



జాతీయ జెండాను ఆవిష్కరించిన ఈవో భరత్‌గుప్తా



శ్రీశైలం: ఆగమ పాఠశాలలో అధిక మార్కులు సాధించిన విద్యార్థికి జ్ఞాపిక అందజేస్తున్న ఈవో

సెకండ్‌క్లాస్ కోర్టు ఆవరణలో...

శ్రీశైలంలోని కోర్టు ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సెకండ్‌క్లాస్ మేజిస్ట్రేట్ పుల్లారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యతను సిబ్బందికి వివరించారు. కార్యక్రమంలో దేవస్థానం లీగల్ ఆఫీసర్ గిరిధర్ పాల్గొన్నారు.



శ్రీశైలం: జాతీయ జెండాను ఆవిష్కరించిన సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ పుల్లారెడ్డి



జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఏ జలాశయంలోనూ నీళ్లు లేవు. ఈ పరిస్థితుల్లో వరి సాగు అంటే కత్తి మీద సామే. కాని ప్రకృతి కరుణించకపోతుందా.. వర్షాలు కురవకపోతాయా అన్న ఆశతో రైతులు సాగు చేపట్టారు. శ్రీశైలం జలాశయానికి ఇంతవరకు వరద ప్రవాహం లేదు. దీంతో డెడ్ స్టోరేజ్ కంటే తక్కువగా నీళ్లున్నాయి. 854 అడుగులు దాటితేనే పోతిరెడ్డిపాడు ద్వారా కేసీ కెనాల్‌కు, వెలుగోడు జలాశయానికి సాగునీరు అందుతుంది. పరిస్థితులు ఇంత ఘోరంగా ఉన్నప్పటికీ రైతులు వరిపంట మీద ఆశతో అష్టకష్టాలు పడి సాగు చేస్తున్నారు. కేసీ కెనాల్, కుందూనదుల్లో వర్షం నీరు కొద్ది కొద్దిగా వస్తుండడంతో విద్యుత్తు మోటార్లు, ఆయిల్ ఇంజిన్లు వేసి నీటిని పంపింగ్ చేస్తున్నారు. పెట్టుబడిని లెక్కజేయకుండా ఈ ప్రాంత రైతులు ఇప్పటికే సుమారు ఎనిమిదివేల ఎకరాల విస్తీర్ణంలో వరిపంట సాగు చేశారు.

-న్యూస్‌టుడే, బండి ఆత్మకూరు

నడకతో ముందుకు కదులుతూ జగన్ ప్రచారం

గడివేముల, పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: నంద్యాలలో మంగళవారం జగన్ ప్రచారం నిర్ణీత వేలకన్నా ఆలస్యమైంది. మొదట పట్టణంలోని వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి రాజగోపాల్‌రెడ్డి ఇంటి వద్ద జగన్ స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొని జెండా ఆవిష్కరించారు. అనంతరం అక్కడి నుంచి రోడ్ షో ప్రారంభించారు. మహిళలు రాఖీ కడుతూ సెల్ఫీలు దిగారు. యువకులు సెల్ఫీలు దిగేందుకు పోటీ పడ్డారు. యువకుల చరవాణులు తీసుకుని జగనే స్వయంగా సెల్ఫీలు తీసి ఇచ్చారు. గాంధీనగర్ నుంచి సాగిన రోడ్ షో మూలసాగరానికి చేరుకుంది. మూలసాగరంలో కొంతసేపు భోజన విరామం తీసుకున్నారు. అక్కడి నుంచి రోడ్ షో సాగింది. మూలసాగరంలో వాహనం నుంచి కిందికి దిగి నడకతో ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి వృద్ధులతో మాట్లాడారు. మూలసాగరంలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. అక్కడి నుంచి జ్ఞానాపురం, వైఎస్ ప్రభుదాస్‌రెడ్డి కాలనీ మీదుగా ప్రచారం సాగింది. రాత్రి 8:00 గంటల వరకూ ప్రచారం పెద్ద చర్చి వరకు కూడా రాలేదు. నిర్ణయించిన కొన్ని కాలనీల్లో ప్రచారం చేపట్టలేదు.



జగన్‌తో సెల్ఫీ తీసుకుంటున్న యువతి


ఘటనా స్థలంలో పడి ఉన్న డ్రైవరు మృతదేహం

ట్రాక్టరు బోల్తా పడి డ్రైవరు మృతి

జి.ఎర్రగుడి (తుగ్గలి), న్యూస్‌టుడే: చెరువు తండా సమీపంలో ట్రాక్టరు ఇంజిన్ బోల్తా పడి డ్రైవరు బండారి నాగరాజు (30) మృతి చెందారు. జొన్నగిరి తాత్కాలిక ఎస్ఐ కేశవ తెలిపిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. జి.ఎర్రగుడికి చెందిన నాగరాజు చెరువుతండా సమీప పొలాల్లో ట్రాక్టర్‌తో టిల్లర్ కొడుతుండగా ప్రమాదం జరిగింది. పొలం పక్కనే ఉన్న లోతైన గుంతలోకి ట్రాక్టర్ ఇంజిన్ దూసుకెళ్లడంతో పల్టీలు కొట్టింది. ప్రమాదంలో నాగరాజు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. నాగరాజుకు భార్య, ముగ్గురు సంతానం ఉన్నారు. మృతుని సోదరుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

ఎల్ఎల్ఆర్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

కర్నూలు పాతనగరం, న్యూస్‌టుడే: ఆర్టీఓ అధికారులు ఈనెల 16న నిర్వహిస్తున్న ఎల్ఎల్ఆర్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఆటో, ట్రాలీ చోదకుల సంఘం అధ్యక్షుడు రాధాకృష్ణ ప్రకటనలో పిలుపునిచ్చారు. పోరాటాల ఫలితంగా ప్రభుత్వం స్పందించి మేళాను నిర్వహిస్తోందన్నారు. కర్నూలు, నంద్యాల, ఆదోని, డోన్, ఆత్మకూరు కార్యాలయాల పరిధిలోని చోదకులు వెళ్లి ఎల్ఎల్ఆర్‌లు పొందాలని కోరారు. రెండు పాస్ ఫొటోలు, ఆధార్ కార్డు, ఫారం 1, ఫారం 2, మెడికల్ సర్టిఫికేట్, డిక్లరేషన్ ఫారం వెంట తీసుకువెళ్లాలన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: వ్యాపారాభివృద్ధికి శ్రీ మహావిష్ణువును ఎలా పూజించాలి?, ఇంట్లో దైవశక్తి పెరిగి శుభాలు జరగడానికి పాటించాల్సిన నియమాలు?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: బృందావనం (రాజేంద్రప్రసాద్, రమ్యకృష్ణ).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': మసాలా వంటలు 'చికెన్ పన్నీర్ కర్రీ', 'ప్రాన్స్-65', కారం కారంగా 'పెప్పర్‌ఫిష్', చెఫ్స్ స్పెషల్ 'రాజస్థానిమటన్‌కర్రీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి-2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్

01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 నా షో నా ఇష్టం
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 10:30, 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ.8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ.09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ.9:30, సా. 4:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ.10:00)
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)
★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (మ. 2:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (మ. 2:30, రా. 09:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొరకని దొంగ (కృష్ణ, రజని), 10-00: మార్నింగ్ షో: ఏది నిజం? (నాగభూషణం. జానకి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: వీడెవడండీ బాబు! (మోహన్‌బాబు శిల్పాశెట్టి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: దెయ్యాలమేడ (కార్తీక్, అంబిక), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: శభాష్ సూరి(ఎన్టీఆర్, కృష్ణకుమారి), 10-00 సెకండ్ షో: దొంగ కోళ్ళు (రాజేంద్రప్రసాద్, సుమలత).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - మష్రూమ్ మసాలా గారెలు, జొన్న గోంగూర పులిహోర, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – మిల్లెట్ సాసేజ్ బ్రాత్, లీఫీ అండ్ వెజ్జి రెడ్ రైస్, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – హెల్తీ పౌడర్ విత్ బనానా, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – మ్యాంగో సలాడ్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - పెసర కట్టు, బెండకాయ వేపుడు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - గోవన్ సొరక్ కర్రీ - గోవన్ క్యూసైన్, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – మాక్రోనీ చీజ్ బాల్స్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - ఫిష్ కలీయ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఫ్రైడ్ బట్టర్ చికెన్, మ.1.00: వావ్ ఏమి రుచి (స్క్యూవర్స్ స్పెషల్) – మస్టర్డ్ చికెన్ స్క్యూవర్స్, మమోడీప్ మస్టర్డ్ వెజిటబుల్స్, మ.1.30, రా.10.00: చటపట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - తోటకూర గారెలు, మ.1.45: ట్రెండీ ట్రీట్స్, మ.2.30: చోటా చెఫ్ – స్ప్రింగ్ ఆనియన్ స్వీట్ కార్న్ పిజ్జా, సా.5.15: స్నాక్స్ – వంకాయ పకోడీ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయం, చోడవరం, విశాఖ జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30తీర్థయాత్ర: శ్రీ సరస్వతి ఆలయం, అనంత సాగరం, మెదక్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 16-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు-కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కళ్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 కృష్ణ.. ముకుంద.. మురారి, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 కృష్ణ వందే జగద్గురుమ్ - శ్రీమైలవరపు శ్రీనివాసరావు (రిపీట్) 02-30 రా..రా..కృష్ణయ్య (రిపీట్) 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 శ్రీకృష్ణలీలామృతం - డాక్యుమెంటరీ (రిపీట్) 05-00 గోపాలుడే.. గోవిందుడు (రిపీట్) + ప్రత్యేక వార్తలు + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 భక్తి చైతన్యం, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 శ్రీకృష్ణ క్షేత్రదర్శిని, 09-30 దేవీసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV — ఉదయం: 06-00 శ్రీవిష్ణు సహస్రం, 06-30 గోవింద నామాలు, 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 మధురాభిషేకం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 గోవిందనామాలు, 06-00 శ్రీవిష్ణుసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 జన్మాష్టమి వైభవం, 09-00 భజరే నందబాలం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

Zee తెలుగు — ఉదయం: 07-30 గోపురం, 08-00 సినిమా: తులసి, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: లౌక్యం.

మా — ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: దొంగాట, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 సినిమా: జ్యోతి లక్ష్మి, 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI — ఉదయం: 06-00 టెలిషాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: స్నేహమంటే ఇదేరా, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: ఒక్కడు, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: కృష్ణగాడి వీర ప్రేమ గాథ.

HBO — ఉదయం: 06-00 బిఫోర్ సన్‌సెట్, 07-30 టీవీ స్పెషల్ : ద గాడ్‌ఫాదర్, 07-45 టీవీ స్పెషల్ : బ్లాక్ మాస్, 07-59 ఐరన్ మ్యాన్, 10-06 ఏజెంట్ కోడి బ్యాంక్స్ 2 : డెస్టినేషన్ లండన్, 11-55 అర్గో, మధ్యాహ్నం: 01-59 ఎస్కేప్ టు విక్టరి, సాయంత్రం: 04-04 గెట్ స్మార్ట్, 06-00 ద అకౌంటెంట్, రాత్రి: 08-00 ద డార్క్ నైట్ రైజెస్, 11-07 డీప్ బ్లూ సీ.

చెరకులో కలుపు నివారణ

మెట్ట ప్రాంతాల్లో వర్షాధారంగా రైతులు చెరకు సాగు చేస్తున్నారు. సాధారణంగా జూన్, జులై నెలల్లో వర్షాధారంగా సాగు చేస్తుంటారు. సరైన వర్షాలు లేకపోవడంతో ఆగస్టు నెలలో కూడా నాటుతున్నారు. వర్షాధారంగా నాటే రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను చెరకు ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.భరతలక్ష్మి వివరించారు.


కలుపు మందు చల్లుతున్న రైతు

చెరకులో కలుపు సమస్య ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం నాట్లు వేస్తున్న రైతులు 87ఎ298, 93ఎ145, 97ఎ85, 20001ఎ63, 83ఎ30, కోటి8201, 2000ఎ56 ,2000ఎ225 రకాలు నాటుకోవాలి. ఎకరాకు 20వేల మూడు కళ్ల ముచ్చెలు నాటాలి. ముదురు గెడల నుంచి విత్తనాన్ని సేకరించాలి. ముచ్చెలను పదిశాతం సున్నపు నీటిలో గంట సేపు నానబెట్టి నాటుకుంటే మొలకశాతం పెరుగుతుంది. నాటిన మూడు రోజులలోపు ఎకరాకు రెండు కిలోలు అట్రజిన్ లేదా మెట్రిబ్యుజిన్ 600 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చెయ్యాలి. 1.25 టన్నుల చెరకు చెత్తను వరుసల మధ్య పల్చగా కప్పాలి. దీనివల్ల తేమ ఎక్కువ రోజులు నిల్వ ఉంటుంది. కలుపు ఉధృతి తగ్గుతుంది. పీక పురుగును చాలా వరకు నివారించవచ్చు. ఇప్పటికే నాట్లు వేసిన తోటల్లో కలుపు సమస్య మొదలైంది. నివారణకు మెట్రిబ్యుజిన్ 400 గ్రా., 2,4-డి సోడియం సాల్టు 800 గ్రాములు, 200 లీటర్ల నీటిలో కలిపి చెరకు నాటిన 45 రోజులలోపు వరుసల మధ్య పిచికారి చెయ్యాలి.

కలుపు మందులతో– జాగ్రత్తలు: కలుపు మందులను సిఫారసు మేరకు మాత్రమే వాడాలి. లేకపోతే పంట దెబ్బతినే ప్రమాదం ఉంది. కలుపు మందులు పిచికారి చేసే సమయంలో భూమిలో తగినంత తేమ ఉండాలి. ఎరువులతో కలిపి వాడకూడదు. సిఫారసు లేనిదే 2, 3 మందులు కలిపి పిచికారి చెయ్యకూడదు.

– న్యూస్‌టుడే, అనకాపల్లి

తమలపాకు సాగుకు మేలైన రకాలు

తమలపాకు సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు అవలంబించడం ద్వారా ఆశించిన దిగుబడులు పొందవచ్చని ఉద్యాన అధికారి ఎం.బబిత తెలిపారు. తమలపాకులను తీగ కత్తిరింపుల ద్వారా ప్రవర్ధనం చేస్తారు. వీటిలో తెల్లాకు(కపూరి రకం), బంగ్లా, కారపు ఆకు, దేశవాళీ, మిఠాపాన్ రకాలున్నాయి.

తెల్లాకు రకం: ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువగా పండిస్తున్నారు. ఆకులు అధికంగా వస్తాయి. పలుచగా, లేతాకు పచ్చ రంగులో ఆకులు అండాకారంలో ఉంటాయి. సువాసన కలిగి నోట్లో వేసుకోగానే కరిగిపోయినట్లు అనిపిస్తాయి. బూజు తెగుళ్లను తట్టుకుంటాయి. ఎండు, కుళ్లు తెగుళ్లను, నీటి ఎద్దడిని తట్టుకోలేవు. చల్లని వాతావరణంలో ఈ తోటలు పెరగవు.

కారపాకు: ఇందులో చిట్టికమ్మెరి, గుడ్డుకమ్మెరి, వేంపల్లి కారపాకు తదితర రాకాలున్నాయి. చిత్తూరు, అనంతపురం, కడప జిల్లాలో వీటిని పండిస్తున్నారు. వీటి ఆకులు మందంగా ముదురాకుపచ్చ రంగులో హృదయాకారంలో ఉంటాయి. ఈ రకాలకు కవటలు తక్కువగా వస్తాయి. వీటి తీగలు కూడా కొంచెం ఎరుపు రంగులో ఉంటాయి. ఆకుల రసంలో ఎక్కువగా యూజినాల్ ఉంటుంది. అందువల్ల ఆకులు కారంగా, ఘాటుగా, లవంగాల రుచిని కలిగి ఉంటాయి. ఇది తెల్లాకు రకం కంటే తక్కువ దిగుబడినిస్తాయి. ఈ తోటలను ఐదు నుంచి 10 సంవత్సరాల వరకు ఉంచుతారు. కొన్ని రకాల తెగుళ్లను తట్టుకుంటాయి.

బంగ్లా రకం: ఈ రకాన్ని ఎక్కువగా పశ్చిమబంగ, ఒడిశా, మధ్యప్రదేశ్‌ల్లో కృత్రిమంగా నిర్మించిన పందిళ్లపై పెంచుతున్నారు. వీటి ఆకులు కూడా లేతాకుపచ్చ రంగులో పెద్దవిగా, మందగా హృదయాకారంలో ఉంటాయి. వీటి ఆకుల్లోని రసంలో యూజినల్ తక్కువగా ఉంటుంది. కారం తక్కువగా ఉంటుంది. నీటి ఎద్దడిని తట్టుకుంటాయి. ఈ తోటలను ఎక్కువ సంవత్సరాలు పెంచవచ్చు. ఇవి కొన్ని తెగుళ్లను తట్టుకుంటాయి.

దేశవాళి రకం: ఈ రకాన్ని బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ఎక్కువగా పండిస్తున్నారు. ఆకులు పెద్దవిగా అండాకారంలో ఉండి ముదురు ఆకుపచ్చ రంగులో ఉంటాయి. వీటి తీగలు కొంచెం ఎరుపు రంగులో ఉంటాయి. ఆకుల్లోని రసంలో కొద్దిగా అనిటోల్ ఉంటుంది. అందువల్ల రుచిగా ఉంటుంది. దిగుబడి మధ్యస్తంగా ఉంటుంది.

మిఠాపాన్: పశ్చిమబంగలోని మిడ్నపూర్ జిల్లాలో మాత్రమే ఈ రకాన్ని పండిస్తున్నారు. అన్ని రకాల కంటే ఈ ఆకులకు డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. ఆకుల్లోని రసంలో అనిటోల్ ఎక్కువగా ఉంటుంది. అందువల్ల తియ్యగా, రుచిగా ఉంటాయి. ఆకులు, పెద్దవిగా, ముదురు ఆకులు ఆకుపచ్చ రంగులో ఉండి అక్కడక్కడా పసుపు పచ్చని మచ్చలు కలిగి హృదయాకారంలో ఉంటాయి. తెగుళ్లు ఎక్కువగా ఆశిస్తుంటాయి. కనుక జాగ్రత్తగా పెంచాలి.

– న్యూస్‌టుడే, ఆత్రేయపురం (తూర్పుగోదావరి జిల్లా)

అతిథి తరలిరాగా....



గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు..

కదన నారీ



కవాతులో మహిళలు..

చిరు భారతం



స్కాట్ బ్యాండ్‌లో విద్యార్థులు

స్వాతంత్ర్య జ్ఞాపకం



తారకరామ మైదానంలో యువత ఉత్సాహం

భళా.. కళ



వేదిక్ వర్సిటీ విద్యార్థుల యోగా ప్రదర్శన

సాములో మేము



శ్రీ చైతన్య పాఠశాల (తిరుపతి) విద్యార్థుల ప్రదర్శన

విరబూసిన సంస్కృతి



విద్యార్థినుల దక్షిణాది నృత్య ప్రదర్శన

సువర్ణ ప్రగతి త్రివర్ణ తిరుపతి..!

అబ్బురపడేలా స్వాతంత్ర్య దినోత్సవం

వరుణుడు కరుణించగా.. అతిథులు తరలిరాగా.. కమ్ముకున్న నీలి మేఘాల మధ్య..ఆధ్యాత్మికత ఉట్టిపడే తిరునగరిలో.. త్రివర్ణ పతాకం రెపరెపలాడింది..సప్తగిరుల సాక్షిగా.. సువర్ణ ప్రగతి వెల్లివిరిసింది.. ప్రకృతి అందాల నడుమ.. వేంకన్న నామాలు చూస్తుండగా.. స్వాతంత్ర్య వేదిక కనువిందు చేసింది.. భారతీయ హృది ఉప్పొంగింది.. వెరసి.. తిరుపతిలో రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.. మంగళవారం ఉదయం సరిగ్గా తొమ్మిది గంటలకు సీఎం చంద్రబాబునాయుడు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు..సాయుధ దళాలతో పాటు.. వివిధ ప్లాటూన్ల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. .శకటాలను ఈసారి కొత్తగా తీర్చిదిద్దారు..అటవీశాఖ శకటానికి మొదటి బహుమతి లభించింది..పోలీసు అధికారులు ముఖ్యమంత్రి చేతుల మీదుగా మెడల్స్ అందుకున్నారు. తర్వాత వారందరితో ఫొటోలు దిగారు. ఈనాడు,తిరుపతి



కళ్లల్లో స్వేచ్ఛా కాంతి

ఐకమత్యమే మహా బలం



ఆకట్టుకున్న బైక్ రైడర్స్ విన్యాసం..



అధినాయక వందనం: జాతీయ పతాకానికి సాల్యూట్ కొడుతున్న సీఎం



సాహసమే ఊపిరిగా...



వేంకన్న తరలి రాగా...

బాహు విన్యాసం



బాహుబలి వేషధారణలో ద్విచక్రవాహన రైడర్



ఉరిమే ఉత్సాహం



ఒంటిని విల్లులా మలచి

త్రివర్ణం... యువతరంగం



జెండా రంగుల టీషర్టుల్లో విద్యార్థినులు

తిరుమల మిలమిల




ఆకట్టుకున్న తితిదే శకటం

శిఖరమంత భక్తి



పర్వతారోహణ చేసిన సాంఘిక సంక్షేమ శాఖ విద్యార్థుల ప్రతిభను చాటి చెబుతున్న శకటం

ప్రకృతి.. స్వర్ణాంధ్ర ఆకృతి



వినూత్నంగా పర్యాటక శాఖ శకటం

అదిరే.. అభినయం



తితిదే సాంస్కృతిక కళాశాల విద్యార్థినుల నృత్య ప్రదర్శన

పద్మావతి పరిణయమాడగ..



పశ్చిమ గోదావరి ఏపీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినుల నృత్య ప్రదర్శన

- అక్రమంగా ఇతర రాష్ట్రాలకు తరలింపు
- నామమాత్రంగా తనిఖీలు
- బనగానపల్లి కేంద్రంగా వ్యాపారం
- అధికారులకు తెలిసినా పట్టని వైనం

పేదోడి బియ్యానికి రెక్కలు

చౌక బియ్యం అక్రమంగా రాష్ట్రాలు దాటుతోంది. చెక్‌పోస్టులు, తనిఖీ కేంద్రాలు, పోలీసులు ఉన్నా బియ్యం రవాణాను అడ్డుకోలేకపోతున్నారు. ఎవరి స్థాయిలో వారికి మామూళ్లు అందుతుండటంతో వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫలితంగా పేదలకు అందాల్సిన బియ్యం డీలర్ల పుణ్యమా అని అక్రమార్కుల జేబులు నిండుతున్నాయి. తక్కువ ధరకు కొని.. వాటికి పాలిష్ పట్టించి విపణిలో విక్రయిస్తున్నారు. బనగానపల్లి కేంద్రంగా సాగుతున్న ఈ వ్యవహారం కర్ణాటకలోని పలు ప్రాంతాలకు విస్తరించింది. స్థానికంగా ఉన్న కొందరి చేతుల్లోనే ఇదంతా సాగుతోందన్న ఆరోపణలు లేకపోలేదు. ఈనేపథ్యంలో 'న్యూస్‌టుడే' పరిశీలన కథనం.

-న్యూస్‌టుడే, బనగానపల్లి

పరిశీలన

జిల్లాలోని బనగానపల్లి చౌక బియ్యం అక్రమ రవాణాకు అడ్డగా మారింది. ఇక్కడి నుంచి వారం రోజుల్లో రెండు నుంచి మూడు లారీలు, అంటే 2వేల క్వింటాలకు పైగా కర్ణాటక, మహారాష్ట్రకు తరలిస్తున్నారు. అధికారులు సైతం చూసీ చూడనట్లు వ్యవహరించడంతో పట్టపగలే బియ్యాన్ని లారీల్లో ఇతర ప్రాంతాలకు తీసుకెళ్తున్నారు. ఇక్కడ స్థానికంగా ఉన్న ఓ ప్రముఖ వ్యాపారి చిన్నపాటి వ్యాపారులతో కుమ్మక్కై వ్యాపారా సామ్రాజ్యాన్ని విస్తరించారన్న ఆరోపణలు ఉన్నాయి. జిల్లాలో అతి ఎక్కువ సార్లు బనగానపల్లి పరిధిలోనే అక్రమ బియ్యాన్ని పట్టుకోవడం గమనార్హం. విజిలెన్సు అధికారులు ఎన్నిసార్లు పట్టుకున్నా తిరిగి మరో లారీకి బియ్యం ఎత్తి పంపుతున్న ఘటనలు ఉన్నాయి. ఓ వైపు విజిలెన్స్ అధికారులు బియ్యం పట్టుకొని కేసులు నమోదు చేసుండగానే మరో చోట బియ్యం ఇతర ప్రాంతాలకు తరలుతోంది. ఎన్ని కేసులు నమోదు చేసినా వ్యాపారాన్ని మానేసే పరిస్థితి కనిపించడం లేదు. బనగానపల్లి సమీపంలోని ఓ తోటలో నిల్వ ఉంచిన బియ్యాన్ని అదే చోట విజిలెన్స్ అధికారులు ఇప్పటికి పది సార్లు పట్టుకున్నారు. దీన్ని బట్టి పరిస్థితి ఏస్థాయిలో ఉందే అర్థం చేసుకోవచ్చు. ఏకంగా ఇక్కడ పౌరసరఫరాల గోదాం నుంచి వచ్చిన సంచులను కూడా గుర్తించారు. అయినా వ్యాపారం స్థిరంగానే నడుస్తోంది. అంతలా ఇక్కడి వ్యాపారులు అక్రమ వ్యాపారంలో పాతుకుపోయారు.


బనగానపల్లికి దూరంగా పౌర సరఫరా శాఖ గోదాం

పౌర సరఫరా గోదాం అధికారుల పరోక్ష సాయం?

చౌక బియ్యం అక్రమంగా తరలేందుకు స్థానికంగా ఉన్న పౌరసరఫరాల గోదాం అధికారులు పరోక్షంగా సాయం చేస్తున్నట్లు ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. గోదాం బనగానపల్లి పట్టణానికి సుమారు 3 కిలో మీటర్ల దూరంలో ఉంది. దీంతో రాత్రి వేళల్లో బియ్యాన్ని గోదాం నుంచి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు తెలుస్తోంది. గోదాంలో నిల్వ ఉంచిన బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు తరలించే బియ్యంలో కలిపే ప్రయత్నాలు నిత్యం జరుగుతున్నాయన్నది విశ్వసనీయ సమాచారం. దీనికి స్థానికంగా ఉన్న కొందరు డీలర్ల సహకారం ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. డీలర్లకు కేటాయించే బియ్యాన్ని కొందరు పూర్తి స్థాయిలో తీసుకెళ్లకుండా నిల్వ ఉంచడం వల్ల ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా గుట్టుగా ఇతర ప్రాంతాలకు బియ్యం తరలుతున్నాయి.

నామమాత్రంగానే చెక్ పోస్టులు

తనిఖీ కేంద్రాలు, చెక్‌పోస్టులు బియ్యం వ్యాపారులకు వరంగా మారాయి. ఇవి నామమాత్రంగా ఉన్నాయి. ఇక్కడ ఏర్పాటు చేసిన నిఘా నేత్రాలు పని చేయడం లేదు. స్థానిక సిబ్బంది తనిఖీలు నిర్వహించినా వ్యాపారుల నుంచి మామూళ్లు తీసుకోవడంతో దర్జాగా బనగానపల్లి నుంచి అక్రమ రవాణా సాగుతోందన్న ఆరోపణలు లేకపోలేదు. బనగానపల్లి నుంచి ప్యాపిలి వద్ద ఉన్న నేషనల్ హైవే వరకు వెళితే అక్కడి నుంచి ఏకంగా కర్ణాటకకు బియ్యాన్ని తరలిస్తున్నారు. ప్యాపిలి వరకు హైవేలో వెళ్లే వరకు జాగ్రత్తలు తీసుకుంటే అక్కడి నుంచి లారీలు ఇతర రాష్ట్రాలకు తరలించేందుకు సులువుగా మారిపోయింది.

అక్రమ రావాణాపై నిఘా పెంచుతాం

-తిరుపతి సాయి, తహసీల్దారు

చౌక బియ్యం తరలింపుపై ప్రత్యేక నిఘా ఉంచుతాం. గోదాం నుంచి బియ్యం ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి ఉండదు. ప్రస్తుతం మిషన్లు వచ్చిన తరువాత అక్రమ బియ్యం బయటకు వెళ్లేందుకు అవకాశం లేదు. అయినా సరే బియ్యం పక్కదారి పట్టకుండా తగు చర్యలు తీసుకుంటాం.


గతంలో బనగానపల్లిలో పట్టుకున్న చౌక బియ్యం బస్తాలు

పల్లె నుంచి కొనుగోలు

ప్రభుత్వం ప్రజలకు పంపిణీ చేసిన బియ్యాన్ని వ్యాపారులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆటోల్లో అక్రమ స్థావరాలకు తరలించి లారీల్లోకి ఎత్తుతున్నారు. కిలో ఒక్క రూపాయికి లభించే బియ్యాన్ని చిన్న పాటి వ్యాపారులు రూ.10లకు పైగా వెచ్చించి ఆటల్లో ఇక్కడి తరలిస్తున్నారు. చిన్న పాటి వ్యాపారులతో పాటు గోదాం అధికారులు సాయంతో చౌక బియ్యం రావాణా సాగుతోంది.


గతంలో చెంచుతోట సమీపంలో పట్టుకున్న బియ్యాన్ని లారీల్లోకి ఎత్తుతున్న కూలీలు

దుకాణాలపై దాడులు.. ప్లాస్టిక్ నిల్వల స్వాధీనం

నాలుగు స్తంభాల కూడలిలో దగ్ధం

పత్తికొండ పట్టణం, న్యూస్‌టుడే: ప్లాస్టిక్ రహిత పత్తికొండ రూపకల్పన లక్ష్యంగా గ్రామపంచాయతీ పాలక వర్గం తీసుకున్న నిర్ణయాలు అమలు దిశగా అధికార యంత్రాంగం ముందుకు కదులుతోంది. గతంలో దుకాణాదారుల విజ్ఞప్తి మేరకు పాలిథిన్ కవర్లు, ప్లాస్టిక్ గ్లాసుల విక్రయాల గడువును జులై నెలాఖరు వరకు అనుమతించింది. గడువు ముగిసినా వాటి విక్రయాలు ఇంకా అక్కడక్కడా కొనసాగుతుండడంతో స్వాతంత్యదినోత్సవం రోజునే మంగళవారం కార్యదర్శి కృష్ణకుమార్, సిబ్బందితో కలసి విస్తృతంగా దాడులు చేశారు. దాదాపు 20 దుకాణాల్లో సోదాలు చేయగా భారీ మొత్తంలో ప్లాస్టిక్ వస్తువులు పట్టుబడ్డాయి. వాటిని స్వాధీనం చేసుకుని ప్లాస్టిక్ నిషేధం పట్ల పంచాయతీ కఠినవైఖరిని ప్రజలకు వివరించి వాటి వాడకాన్ని ఇక మానుకోవాలన్న భావన ప్రజల్లో వచ్చేందుకు స్థానిక నాలుగు స్తంభాల కూడలిలో వాటిని బహిరంగంగా కాల్చివేశారు.


పట్టణంలోని దుకాణం నుంచి ప్లాస్టిక్ సంచుల స్వాధీనం


ప్లాస్టిక్ వస్తువులను నాలుగు స్తంభాల కూడలిలో కాల్చివేత

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

మరొకరికి తీవ్ర గాయాలు

గుంజలపాడు(కోవెలకుంట్ల (గ్రామీణ), న్యూస్‌టుడే: కోవెలకుంట్ల నుంచి గుంజలపాడు వెళ్లే మార్గంలో మంగళవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈఘటనలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. కోవెలకుంట్లకు చెందిన పుల్లయ్య అలియాస్ బాలు సంజామల మండలంలోని పేరుసోముల నుంచి కోవెలకుంట్లకు ద్విచక్రవాహనంపై బయలుదేరారు. అదే గ్రామానికి చెందిన ఈర్ల పెద్దవెంకటేశ్వర్లు(45) నంద్యాలలో జరిగే బంధువుల పెళ్లికి సిద్ధమై పుల్లయ్య ద్విచక్రవాహనాన్ని ఎక్కారు. గుంజలపాడుకు కోవెలకుంట్లకు మధ్యలో ఉన్న ఎస్సార్బీసీ కాల్వ సమీపంలో ఎదురుగా బొలేరో వాహనం వచ్చి ఢీకొంది. ఈ ఘటనలో తీవ్రంగా గాయాలపాలైన ఇద్దర్నీ కోవెలకుంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈఘటనలో పెద్ద వెంకటేశ్వర్లు మృతి చెందారు. పుల్లయ్యను మెరుగైన వైద్యం కోసం నంద్యాలకు తరలించారు. ఘటన స్థలాన్ని చేరుకున్న ఎస్సై శ్రీధర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.


మృతి చెందిన పెద్ద వెంకటేశ్వర్లు

రజకులకు రక్షణ కల్పించాలి

కర్నూలు పాతనగరం, న్యూస్‌టుడే: రజకులకు రక్షణ కల్పించాలని రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు డిమాండ్ చేశారు. నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మను వారు మంగళవారం దహనం చేశారు. చిత్తూరు జిల్లాలో గ్రామ బహిష్కరణ చేసి రజకుల గృహాలను కూల్చివేయడం దారుణమని వాపోయారు. దుస్తులు శుభ్రం చేసి జీవనం చేస్తున్న రజకులపై దాడులు చేయడం బాధాకరమన్నారు. రక్షణ కల్పించేందుకు ఎస్సీ, ఎస్టీ తరహాలో చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి గురుశేఖర్, నాయకులు శ్రీను, జయమ్మ, శేఖర్‌బాబు, పుల్లయ్య, శేషయ్య రజకులు పాల్గొన్నారు.


దిష్టిబొమ్మను దహనం చేస్తున్న రజక సంఘం నాయకులు

బంగారు కవచ ఏర్పాట్లను పరిశీలించిన ఈవో

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైలంలోని శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామివార్ల ఆలయ ద్వారబంధనాలకు చేపట్టిన బంగారు కవచ ఏర్పాట్లను మంగళవారం ఈవో భరత్ గుప్తా పరిశీలించారు. ఇప్పటికే శ్రీస్వామివారి గర్భాలయ, అంతరాలయ ద్వారబంధనాలకు బంగారు కవచాల అమరిక పనులు పూర్తయ్యాయి. అమ్మవారి ఆలయానికి ఆ పనులు జరుగుతున్నాయి. శ్రీశైల ఆలయానికి నూతన ఉత్సవమూర్తులను తీసుకువచ్చినట్లు తెలిసింది. ఆలయ ప్రాంగణంలోని ఉపాలయాలకు బంగారు తాపడం పనులు చేపట్టడానికి ఈవో కసరత్తు చేస్తున్నారు.

రెండు ద్విచక్రవాహనాలను ఢీకొన్న లారీ

తండ్రీ కుమారుడికి తీవ్రగాయాలు

పేరుసోముల (సంజామల), న్యూస్‌టుడే : అతివేగంగా వెళుతున్న లారీ ద్విచక్రవాహనాన్ని ఢీకొంది. ఈఘటనలో తండ్రీకుమారుడికి తీవ్రగాయాలయ్యాయి. ఈఘటన పేరుసోముల గ్రామం సమీపంలోని ఎస్సార్బీసీ కాల్వ వద్ద మంగళవారం జరిగింది. తాడిపత్రి నుంచి పేరుసోముల మీదుగా కోవెలకుంట్లకు వెళుతున్న మినీ లారీ అతి వేగంగా వస్తూ ద్విచక్రవాహనంలో వెళ్తున్న దంపతులను ఢీకొంది. వారు లారీ కింద పడకుండా కాపాడేందుకు డ్రైవర్ లారీని పక్కకు తిప్పాడు. ఇదే సమయంలో పొలాల్లో పనులు ముగించుకుని ద్విచక్రవహనంలో వస్తున్న తండ్రీ కుమారుడి లారీ ఢీకొంది. దీంతో గొల్ల తిమ్మన్న అతని కుమారుడు సుధీర్‌కు తీవ్రంగా గాయపడ్డారు. మరో వాహనంలోని దంపతులకు స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు పేరుసోములలో ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్సల అనంతరం మెరుగైన వైద్యం కోసం నంద్యాలకు తరలించారు.


లారీ చక్రాల వద్ద ద్విచక్ర వాహనం


పేరుసోములలో చికిత్సలు పొందుతున్న తిమ్మయ్య

తప్పుగా మాట్లాడితే నన్ను కాల్చి చంపండి - మంత్రి ఆదినారాయణరెడ్డి

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: తప్పుగా మాట్లాడి ఉంటే నన్ను కాల్చి చంపాలని మార్కెటింగ్, గిడ్డంగుల శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి నంద్యాల పట్టణంలోని తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీలు శుభ్రంగా ఉండాలని, సరిగా చదవకపోయినా సూపరింటెండెంట్లు అవుతున్నారని సాక్షి ఛానల్‌లో పదే పదే ప్రసారం అవుతున్న కథనంపై ఆదినారాయణరెడ్డి తీవ్రంగా స్పందించారు. నేను తప్పు చేయను. కక్ష కట్టి జగన్ తన మీద పత్రిక, టీవీ ఛానల్ ద్వారా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాగా చదవండి, బాగా ఎదగండని చెబితే, దానిని వక్రీకరించి ప్రచారం చేయడం తగదని ఆయన పేర్కొన్నారు. శుభ్రత పాటించండి, రోగాలకు దూరంగా ఉండండంటే జగన్‌మోహన్‌రెడ్డికి తప్పుగా కనిపిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉప ఎన్నికల్లో కీలక పాత్ర పోషిస్తున్నందునే తనను లక్ష్యంగా చేస్తున్నారన్నారు. తన ఆధ్వర్యంలో 18 చోట్ల దళిత కాలనీల్లో తితిదే నిధులతో దేవాలయాలు కట్టించిన చరిత్ర తనదన్నారు. సమావేశంలో ఆళ్లగడ్డ మార్కెట్ యార్డు ఛైర్మన్ బీవీ రామిరెడ్డి పాల్గొన్నారు.



ముఖ్యమైన తేదీలు

★ యూపీఎస్సీలోని వివిధ ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి: *31 ఆగస్టు*

★ ఇంటెలిజెన్స్ బ్యూరోలోని ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి: *2 సెప్టెంబరు*

★ నిట్ రూర్కెలాలోని ఉద్యోగాలకు చివరి తేదీ: *11 సెప్టెంబరు*

★ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో నాన్‌టీచింగ్ పోస్టులకు: 18 సెప్టెంబరు

ప్రతిభ

3562 ప్రొబేషనరీ ఆఫీసర్లు

ఉద్యోగాలు Jobs

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ ప్రొబేషనరీ ఆఫీసర్లు/ మేనేజ్‌మెంట్ ట్రెయినీస్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ మొత్తం ఖాళీలు: 3562

★ అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ వయసు: 1 ఆగస్టు 2017 నాటికి 20 నుంచి 30 సంవత్సరాల మధ్య వయసున్నవారు అర్హులు. ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు అయిదు సంవత్సరాలు, ఓబీసీ (నాన్ క్రీమీ లేయర్) అభ్యర్థులకు మూడు సంవత్సరాలు, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు పది సంవత్సరాలు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.

★ ఎంపిక: ఆన్‌లైన్ రాతపరీక్ష (ప్రిలిమ్స్, మెయిన్), ఇంటర్వ్యూ ఆధారంగా.

★ **పరీక్ష విధానం:**

★ **ప్రిలిమినరీ ఎగ్జామినేషన్:** ఇంగ్లిష్ లాంగ్వేజ్ (30 ప్రశ్నలు, 30 మార్కులు), క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ (35 ప్రశ్నలు, 35 మార్కులు), రీజనింగ్ ఎబిలిటీ (35 ప్రశ్నలు, 35 మార్కులు) నుంచి మొత్తం 100 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు: 100. కాల వ్యవధి: 1 గంట.

★ **మెయిన్ ఎగ్జామినేషన్:** రీజనింగ్ అండ్ కంప్యూటర్ ఆప్టిట్యూడ్ (45 ప్రశ్నలు, 60 మార్కులు, 60 నిమిషాలు), జనరల్/ ఎకానమీ/ బ్యాంకింగ్ అవేర్‌నెస్ (40 ప్రశ్నలు, 40 మార్కులు, 35 నిమిషాలు), ఇంగ్లిష్ లాంగ్వేజ్ (35 ప్రశ్నలు, 40 మార్కులు, 40 నిమిషాలు), డేటా అనాలిసిస్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్ (35 ప్రశ్నలు, 60 మార్కులు, 45 నిమిషాలు) నుంచి మొత్తం 155 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు 200. కాల వ్యవధి: 3 గంటలు. ఇవి కాక ఇంగ్లిష్ లాంగ్వేజ్ (లెటర్ రైటింగ్ అండ్ ఎస్సే) నుంచి 25 మార్కులకు రెండు ప్రశ్నలు ఇస్తారు. దీనికి 30 నిమిషాల వ్యవధి ఉంటుంది.

★ ప్రిలిమ్స్, మెయిన్స్ రెండింటిలో నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది.

★ దరఖాస్తు రుసుము: ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.100, ఇతరులు రూ.600 దరఖాస్తు రుసుమును ఆన్‌లైన్ పేమెంట్ ద్వారా చెల్లించాల్సి ఉంటుంది.

★ ప్రిలిమినరీ పరీక్ష తేదీలు: అక్టోబరు 7, 8, 14, 15

★ మెయిన్ ఎగ్జామినేషన్: 26 నవంబరు

★ తెలుగు రాష్ట్రాలకు పరీక్ష కేంద్రాలు (ప్రిలిమ్స్): చీరాల, చిత్తూరు, గుంటూరు, కాకినాడ, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, పుత్తూరు, రాజమండ్రి, శ్రీకాకుళం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.

★ మెయిన్స్: గుంటూరు, కర్నూలు, విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

★ చివరి తేదీ: **5 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **www.ibps.in**

నిట్, రూర్కెలాలో 203 ఖాళీలు

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రూర్కెలా ఇంజినీరింగ్, ఆర్కిటెక్చర్, సైన్స్, హ్యూమానిటీస్, మేనేజ్‌మెంట్ విభాగాల్లో ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✲ మొత్తం ఖాళీలు: 203 (అన్‌రిజర్వ్‌డ్ - 55, ఎస్సీ - 40, ఎస్టీ - 26, ఓబీసీ - 82)

✲ అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్

✲ ఖాళీ ఉన్న విభాగాలు/ స్పెషలైజేషన్స్/ అకడమిక్ గ్రూప్‌లు: బయోటెక్నాలజీ అండ్ మెడికల్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్, కెమికల్ ఇంజినీరింగ్, సెరామిక్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, కెమిస్ట్రీ, ఎర్త్ అండ్ అట్మాస్ఫియరిక్ సైన్సెస్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, ఫుడ్ ప్రాసెస్ ఇంజినీరింగ్, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, ఇండస్ట్రియల్ డిజైన్, లైఫ్ సైన్స్, మ్యాథమెటిక్స్, మెకానికల్ ఇంజినీరింగ్, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్, మైనింగ్ ఇంజినీరింగ్, ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, ఫిజిక్స్ అండ్ ఆస్ట్రానమీ, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్.

అర్హతలు: ఇంజినీరింగ్ విభాగంలో పోస్టులకు ప్రథమ శ్రేణి మార్కులతో సంబంధిత విభాగంలో బీఈ/ బీటెక్ ఉత్తీర్ణులై ఉండాలి.

★ ఇండస్ట్రియల్ డిజైన్‌కి 60 శాతం మార్కులతో బీటెక్/ బీడీఈఎస్‌తోపాటు సంబంధిత విభాగంలో పీహెచ్‌డీ అవసరం.

★ ఆర్కిటెక్చర్ విభాగానికి ప్రథమ శ్రేణిలో బీఆర్క్, ఎంఆర్క్/ పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ సైన్స్/ హ్యూమానిటీస్, సోషల్ సైన్సెస్ విభాగాలకు సంబంధిత విభాగంలో ప్రథమ శ్రేణి మార్కులతో మాస్టర్స్ డిగ్రీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ పోస్టులకు మేనేజ్‌మెంట్‌లో ప్రథమ శ్రేణి మార్కులతో ఎంబీఏ/ పీడీజీబీఎం తోపాటు పీహెచ్‌డీ అవసరం.

★ ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

చివరి తేదీ: ***11 సెప్టెంబరు***

వెబ్‌సైట్: **nitrkl.ac.in**

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ మొత్తం ఖాళీలు: 15.

★ డాక్యుమెంటేషన్ కమ్ టెక్నికల్ అసిస్టెంట్/ లైబ్రేరియన్ - 1.

★ సీనియర్ అసిస్టెంట్ - 2 (ఏదైనా డిగ్రీతోపాటు సంబంధిత విభాగంలో అనుభవం అవసరం).

★ జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ - 1.

★ స్టెనోగ్రాఫర్ - 4 (ఏదైనా డిగ్రీతోపాటు లోయర్ స్టెనోగ్రఫీ, టైప్ రైటింగ్‌లో సర్టిఫికెట్, కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం).

★ ల్యాబొరేటరీ అటెండెంట్ - 1.

★ ప్రొఫెషనల్ అసిస్టెంట్ - 2. (లైబ్రరీ సైన్స్/ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్‌లో 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ లేదా తత్సమాన అర్హతతోపాటు అనుభవం ఉండాలి. కంప్యూటర్ అప్లికేషన్స్‌లో డిప్లొమా ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.

★ జూనియర్ ప్రొఫెషనల్ అసిస్టెంట్ - 1.

★ లైబ్రరీ అటెండెంట్ - 2 (ఎస్ఎస్‌సీ లేదా తత్సమాన అర్హతతోపాటు సంబంధిత విభాగంలో సర్టిఫికెట్ అవసరం).

★ మెస్ సూపర్‌వైజర్ - 1.

★ దరఖాస్తు: 18 ఆగస్టు నుంచి 18 సెప్టెంబరు వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

★ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ:

29 సెప్టెంబరు

★ వెబ్‌సైట్: **uohyd.ac.in**

ఇంటెలిజెన్స్ బ్యూరోలో 1300 ఖాళీలు



కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇంటెలిజెన్స్ బ్యూరో అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ (గ్రేడ్-2)/ ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ 2017 కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ **పోస్టు పేరు:** అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్/ ఎగ్జిక్యూటివ్

★ **ఖాళీలు:** 1300 (అన్ రిజర్వ్‌డ్ - 951, ఓబీసీ - 184, ఎస్సీ - 109, ఎస్టీ - 56).

★ **అర్హత:** ఏదైనా గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉంటే మంచిది.

★ **వయసు:** 18 నుంచి 27 సంవత్సరాల మధ్య వయసున్నవారు అర్హులు. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు అయిదేళ్లు, ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.

★ **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ **పరీక్ష విధానం:** టైర్ - 1, టైర్ - 2 అనే రెండు రాత పరీక్షలు నిర్వహిస్తారు.

★ **టైర్ – 1:** ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ ఎనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లిష్ లాంగ్వేజ్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. 100 మార్కులు. వ్యవధి: 60 నిమిషాలు. నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది. టైర్ - 1 లో అర్హత సాధించిన అభ్యర్థులకు టైర్ - 2 పరీక్ష నిర్వహిస్తారు.

★ **టైర్ – 2:** డిస్క్రిప్టివ్ తరహాలో ఉంటుంది. ఎంపిక చేసిన అంశంపై ఎస్సే రాయాల్సి ఉంటుంది (దీనికి కేటాయించిన మార్కులు 30). మరో ప్రశ్నగా 20 మార్కులకు ఇంగ్లిష్ కాంప్రెహెన్షన్ అండ్ ప్రిసైజ్ రైటింగ్ ఉంటుంది. మొత్తం వ్యవధి - 60 నిమిషాలు.

★ టైర్ - 2లో అర్హత సాధించిన అభ్యర్థులకు 100 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.

★ తెలుగు రాష్ట్రాలకు పరీక్ష కేంద్రాలు: విజయవాడ, హైదరాబాద్.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ చివరి తేదీ: ***2 సెప్టెంబరు***

★ వెబ్‌సైట్: **www.mha.nic.in**

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ఆన్‌లైన్ రిక్రూట్‌మెంట్ అప్లికేషన్ ద్వారా కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ అసిస్టెంట్ డైరెక్టర్ (కెమిస్ట్రీ) - 1.

★ అసిస్టెంట్ ఇంజినీర్ (ఎలక్ట్రికల్ - 1, మెకానికల్ - 2).

★ స్పెషలిస్ట్ (గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ (అనాటమీ - 8, అబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ - 13, ఆప్తల్మాలజీ - 3, ఆర్థోపెడిక్స్ - 1, పీడియాట్రిక్ కార్డియాలజీ - 2, రేడియో థెరపీ - 10).

★ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ - 6.

★ డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ - 5.

★ లెక్చరర్ (మెకానికల్ - 1, ఎలక్ట్రికల్ - 1).

★ అర్హతలు, వయసు మొదలైన వివరాల కోసం వెబ్‌సైట్ చూడొచ్చు.

★ ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.

★ చివరి తేదీ: ***31 ఆగస్టు***

★ వెబ్‌సైట్: **www.upsconline.nic.in**

ఎగ్జిక్యూటివ్‌లు

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ కింది ఎగ్జిక్యూటివ్ పోస్టులను భర్తీ చేయనుంది.

★ హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ - 20

★ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ - 5

★ అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ - 2

★ ఎంపిక: యూజీసీ - నెట్ నవంబరు 2017లో సాధించిన స్కోరు ఆధారంగా.

★ అర్హతలు, వయసు మొదలైన పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడొచ్చు.

★ వెబ్‌సైట్: **www.ongcindia.com**

ప్రవేశాలు — యూజీసీ నెట్ - 2017

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్/ జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ అర్హత కోసం నిర్వహించే యూజీసీ - నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నవంబరు 2017)కు నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ అర్హత: హ్యూమానిటీస్/ సోషల్ సైన్స్/ మేనేజ్‌మెంట్/ సైన్స్/ ఆర్ట్స్ విభాగాల్లో 55 శాతం మార్కులతో పీజీ లేదా తత్సమాన అర్హత అవసరం.

★ వయసు: అసిస్టెంట్ పోస్టులకు గరిష్ఠ వయోపరిమితి లేదు. జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయసు 1 నవంబరు 2017 నాటికి 28 సంవత్సరాలకు మించకూడదు.

★ పరీక్ష ఫీజు: జనరల్ అభ్యర్థులు రూ.1000, ఓబీసీ అభ్యర్థులు రూ.500, ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.250 పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

★ పరీక్ష విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే ఈ పరీక్షలో మొత్తం మూడు పేపర్లు ఉంటాయి.

★ పేపర్ - 1: 50 ప్రశ్నలు, 100 మార్కులు, సమయం 1 గంట 15 నిమిషాలు.

★ పేపర్ - 2: 50 ప్రశ్నలు, 100 మార్కులు, సమయం 1 గంట 15 నిమిషాలు

★ పేపర్ - 3: మొత్తం మార్కులు 150. 75 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి 2.30 గంటలు.

★ తెలుగు రాష్ట్రాలకు పరీక్షా కేంద్రాలు: గుంటూరు, తిరుపతి, విశాఖపట్నం, హైదరాబాద్, వరంగల్.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ పరీక్ష తేదీ: 5 నవంబరు

★ చివరి తేదీ: ***11 సెప్టెంబరు***

వెబ్‌సైట్: **cbsenet.nic.in**

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్

కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ ఖాళీలు: సబ్ ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) - 21.

★ అర్హత: మెట్రిక్యులేషన్/ తత్సమాన ఉత్తీర్ణతతోపాటు సివిల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా అవసరం.

★ వయసు: 20 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో. ★ చివరి తేదీ: ***22 సెప్టెంబరు***

★ వెబ్‌సైట్: **www.itbpolice.nic.in**

Mail your feedback to
pratibhadesk@eenadu.net

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 **Maximum Marks: 80** **Time: 45 Mts.**

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

Directions (Q.66 - 70): Study the following information carefully to answer the given questions.

In a college, there were 700 students in 2012. The college offers Engineering in five specializations - Computer Science, Civil, Electrical, Mechanical and Biotechnology. Out of the total number of male students in the college, 30% study Computer Science, 15% study Civil, 18% study Electrical, 12% study Mechanical and the remaining students study Biotechnology. Out of the total number of female students in the college, 35% study Computer Science, 5% study Civil, 20% study Electrical and 15% Study Mechanical. There are 75 female students in Biotechnology.

66. The number of male students in Biotechnology is what percent more than the number of female students studying in the same course?

1) $35\frac{1}{2}$ 2) $37\frac{1}{6}$ 3) $33\frac{1}{3}$
4) $35\frac{1}{8}$ 5) $34\frac{1}{6}$

67. What is the respective ratio between the male students in Computer Science and the number of female students studying in the same course?



1) 15 : 8 2) 13 : 9 3) 8 : 7
4) 10 : 9 5) 4 : 3

68. What is the difference between the total number of female students in Electrical and Mechanical together and total number of males studying in the same courses together?

1) 12 2) 19 3) 15
4) 11 5) 17

69. The total number of male students in Civil and Computer Science together is what percent of the total number of students (male and female) studying in these two courses together?

1) 66 2) 62.5 3) 64
4) 65 5) 60

70. What is the average number of students (male and female) in Mechanical and Biotechnology?

1) 132 2) 124 3) 134
4) 128 5) 138

Directions (Q.71 - 75): What approximate value will come in place of the question mark (?) in the following questions? (You are not expected to calculate the exact value.)

71. 465.84 + 764.86 − 211.99 = ?

1) 1100 2) 1080 3) 1000
4) 1020 5) 1060

72. 149.9% of 149.9 + 149.9 = ?

1) 375 2) 400 3) 350
4) 425 5) 450

73. $3001 \times 749 \div 1001 - 1399 = ?$

1) 650 2) 700 3) 950
4) 850 5) 1000

74. $\sqrt{2642} - \sqrt{1156} + \sqrt{459} = ?$

1) 50 2) 90 3) 40
4) 20 5) 30

75. $\frac{901}{29} \times \frac{91}{301} \div \frac{51}{599} = ?$

1) 140 2) 120 3) 60
4) 80 5) 110

76. A man sold a wristwatch for Rs.2,400 at a loss of twenty five percent. At what rate should he have sold the wrist-watch to earn a profit of twenty five percent?

1) Rs.3,600 2) Rs.4,000
3) Rs.3,500 4) Rs.3,800
5) None of these

77. The average of five numbers is 56. If the average of first four numbers is 54, what is the value of the fifth number?

1) 68 2) 72 3) 56
4) 64 5) None of these

78. If a number is added to seven-ninth of thirty five percent of 900, the value so obtained is 325. What is the number?

1) 60 2) 120 3) 90
4) 180 5) None of these

79. The ratio between the three angles of a quadrilateral is 1 : 4 : 5 respectively. The value of the fourth angle of the quadrilateral is 60°. What is the difference between the value of the largest and the smallest angles of the quadrilateral?

1) 120° 2) 90° 3) 110°
4) 100° 5) None of these

80. What least number should be subtracted from 1740, so that it will be completely divisible by 88?

1) 156 2) 68 3) 58
4) 146 5) None of these

Key

66-3	69-5	72-1	75-5	78-5
67-3	70-3	73-4	76-2	79-1
68-3	71-4	74-3	77-4	80-2.

Explanations

1. A ≤ R ≤ N = G ≥ T > S

Conclusions

I. A < S: Not True
II. A = S: Not True

(2-3):

C > R ≤ E = T
R < Y; U ≥ E
C > R < Y
Y > R ≤ E ≤ U
C > R ≤ E = T ≤ U

2. Conclusions

I. C > Y: Not True
II. U ≥ Y: Not True

3. Conclusions

I. U ≥ R: True
II. T ≤ U: True

(4 – 5):

P ≥ R = B ≤ S
C ≤ B > Z
P ≥ R = B > Z
Z < R = B ≤ S
C ≤ B ≤ S

4. Conclusions

I. Z = P: Not True
II. S ≤ Z: Not True

5. Conclusions

I. C < S: Not True II. C = S: Not True

C is either smaller than or equal to S. Therefore, either Conclusion I or Conclusion II follows.

6.

$L \xrightarrow{+3} O \xrightarrow{-5} J$

$F \xrightarrow{+3} I \xrightarrow{-5} D$

$R \xrightarrow{+3} U \xrightarrow{-5} P$

$I \xrightarrow{+3} L \xrightarrow{+2} N$

$C \xrightarrow{+3} F \xrightarrow{-5} A$

7.

$B \xrightarrow{+1} C \xrightarrow{+2} E \xrightarrow{+3} H \xrightarrow{+4} L \xrightarrow{+5} \boxed{Q}$

(8 – 10):

7th	G
6th	C
5th	D
4th	A
3rd	F
2nd	E
1st	B

8. G lives on the topmost floor.

9. C lives immediately above D's floor.

10. F, D. B and G live on odd numbered floor. C lives on even numbered floor.

(11 – 15):

Person	Pen	Car	Watch
Suman	Parker	Mica	Samay
Mrudula	Cello	City	Citizen
Amir	Lamy	Santro	Timex
Veena	Lexi	WagonR	Titan
Harsh	Pointer	Swift	Fastrack

11. Suman likes Samay watch.

12. Harsh likes Pointer pen.

13. Harsh likes Fastrack watch.

14. Harsh likes Swift car.

15. Veena likes Titan watch.

16. It is requested to send another type of letter. It implies that format and emphasis of different types of letters is different. Again, it is clearly mentioned to send an official letter rather than semi-official letter on this subject.

Therefore, it is possible to send different types of letters on the same subject.

17. Only assumption I is implicit in the statement. The details of passengers are required for booking the tickets.

18. Clearly, both the assumptions are implicit in the statement.

19. The date of birth of Yasir is February 29. It means he was born in a Leap Year.

From statement I:

Leap Year between 2005 and 2011 was 2008.

From statement II:

2012 - 4 = 2008 and 2008 was a Leap year.

20. From statement I:

Out of 42 students, 38 play both chess and cricket and the remaining four play only cricket. Therefore, no student plays only chess.

(21-25):

Left Q R T X U P W V S Right
(all facing ↑)

21. V sits seventh to the right of Q.

22. Q and S are seated at two extreme ends of the line.

23. Three persons - T, X and U - are seated between R and P.

24. T sits fifth to the left of V. Q sits fifth to the left of P. X sits fifth to the left of S.

25. Seventh from the left ⇒ W

Fifth from the right ⇒ U

P sits exactly between U and W.

(26 – 30):

Day	Person	City
Monday	R	New York
Tuesday	M	Bangkok
Wednesday	S	Tokyo
Thursday	O	Paris
Friday	P	Seoul
Saturday	N	Madrid
Sunday	Q	London

26. O attended Seminar on Thursday and Thursday − 1 = Wednesday.

N attended Seminar on Saturday and Saturday − 1 = Friday.

Q attended Seminar on Sunday and Sunday − 1 = Saturday.

S attended Seminar on Wednesday and Wednesday − 1 =Tuesday.

M attended Seminar on Tuesday and Tuesday + 2 = Thursday.

27. N attended Seminar in Madrid on Saturday.

28. P attended Seminar in Seoul on Friday.

29. The combination Thursday - O - Paris is correct.

30. R attended Seminar in New York on Monday.

M attended Seminar exactly between R and S.

P attended Seminar in Seoul on Friday.

31. The inference is definitely false. An example cannot support the inference.


32. The inference seems to be false as the use of term 'most' makes the inference doubtful. But the first part talks about the same.

33. Clearly, the inference is definitely true.

34. The advice is meant for all who are associated with business. Therefore, the inference is probably true.

35. In the passage it is mentioned that the author saw the film 'The wizard Oz' three times. It does not imply that he watches most movies more than twice.

36.



I. ✔✕ II. ✕✔

Either I or II follows.

(మిగతా వివరణలు రేపటి పేజీల్లో)

ఉత్తమ సేవలు.. ప్రశంసా పురస్కారాలు



ఎం.వెంకటసుబ్బారెడ్డి (శ్రీశైలం ప్రత్యేక కలెక్టర్) | బి.ఆర్ ఈశ్వర్ (జడ్పీ సీఈవో) | ఉమామహేశ్వరమ్మ (వ్యవసాయశాఖ జేడీ) | డా.సుదర్శన్ కుమార్ (పశుసంవర్ధకశాఖ జేడీ) | డి.హుసేన్ సాహెబ్ (కర్నూలు ఆర్డీవో) | బి.పార్వతి (డీపీవో) | డి.ఆనంద్ నాయక్ (ముఖ్యప్రణాళికశాఖ జేడీ) | డా.నరసింహులు (డీఎంహెచ్‌వో) | డా.వి. చంద్రశేఖర్ (ఆసుపత్రి పర్యవేక్షకులు) | జె.హరిబాబు (ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ)



పురస్కారం అందుకుంటున్న రామస్వామి (రెండో జేసీ)

కర్నూలు నేరవార్తలు, సచివాలయం, న్యూస్‌టుడే: ఆగస్టు 15 వేడుకలు జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి. 450 మంది ఉన్నతాధికారులకు, అధికారులకు, ఉద్యోగులకు కలెక్టర్ సత్యనారాయణ ప్రశంసా పత్రాలు అందజేశారు. తిరుపతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా రెండో పటాలం అదనపు దళాధిపతి అల్లాబకాష్, విశ్రాంత డీజీ ప్రసాద్‌బాబు రాష్ట్రపతి పతకాలు, విజిలెన్స్ ఏడీ వెంకటేశ్వర్లు రూ.20,000 నగదు పురస్కారం, జ్ఞాపిక అందుకున్నారు.



తహెరా సుల్తానా (డీఈవో) | సామేల్‌సుకుమార్ (సమాచారశాఖ డీడీ) | తాతారావు (వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్) | బి.రఘునాథరెడ్డి (ఉద్యానశాఖ-ఏడీ) | సత్యనారాయణచౌదరి (మార్కెటింగ్ ఏడీ) | హరినాథరెడ్డి (నగరపాలక ఉన్నతాధికారి) | శ్రీరాములు (అబ్కారీశాఖ డీసీ) | కె.సోమశేఖర్‌రెడ్డి (జీఎం డీఐసీ) | మల్లికార్జునుడు (ఉప కలెక్టర్) | బాలకొండయ్య (పీఐయూ పీఆర్ డీఈఈ)



వేణుగోపాల్‌రెడ్డి (నెడ్‌క్యాప్ డీఎం) | చంద్రశేఖర్ (డీఎఫ్‌వో,కర్నూలు) | ఆర్.యశోదబాయి (డీఎఫ్‌వో (ఎస్.ఎఫ్)) | సి.సెల్వం (డీఎఫ్‌వో (వన్యప్రాణి), ఆత్మకూరు) | రామాంజనేయులు (మెప్మా పీడీ) | వెంకటనారాయణ (కలెక్టరేట్ ఏవో) | షేక్ సిరాజుద్దీన్ (గ్రీవెన్స్ సెల్) | రామన్న (గెస్ట్ హౌస్ డీటీ) | వెంకటేష్‌నాయక్ (జేసీ సీసీ) | రవిరెడ్డి (డీటీ డిసెక్షన్) | రాజారవీంద్రనాథ్ (ఈ.సెక్షన్) | బి.ధనుంజయ రెడ్డి (ఈ.సెక్షన్) | హేమలతాదేవి (గ్రీవెన్స్‌సెల్)



కె.వి.ఉపేంద్ర (డీఆర్వో సీసీ) | సి.ప్రవీణ్ (సి.సెక్షన్) | విష్ణువర్ధనాచారి (ఎలక్షన్‌సెల్) | రవికుమార్ (కలెక్టర్ సీసీ) | భాస్కర్ (కలెక్టర్ దఫేదార్) | శేషఫణి (కలెక్టర్ గన్‌మెన్) | శ్రీనివాసులు (డీటీ, ఎల్ఆర్ ఆర్డీవో) | ఎన్.పుల్లమరాజు (వీఆర్వో) | పుల్లయ్య (తహసీల్దారు, పత్తికొండ) | ఎం.రాజారఘువీర్ (ఏఎస్‌వో) | ఎ.వేణుగోపాల్ (డీటీ,డీఎస్‌వో ఆఫీస్) | ఎస్.సుల్తాన్ (డీఎస్‌వో అటెండర్) | డి.ఖాజాబీ (ఏ.సెక్షన్)



ఒ.నీలిమా (ఏ.సెక్షన్) | ఎం.వెంకటాద్రి (డీఎస్పీ, మహిళాస్టేషన్) | డి.మురళీధర్ (డీఎస్పీ ఎస్సీ,ఎస్టీసెల్-I) | కేఎస్ వినోద్‌కుమార్ (డీఎస్పీ ఎస్సీ,ఎస్టీసెల్-2) | రాజశేఖర్‌రాజు (డీఎస్పీ, డీటీసీ) | రమణమూర్తి (డీఎస్పీ, కర్నూలు) | బాబాఫక్రుద్దీన్ (డీఎస్పీ, డోన్) | శ్రీనివాసరావు (ఆదోని డీఎస్పీ) | కె.సుప్రజ (ఆత్మకూరు డీఎస్పీ) | జె.హుసేన్ పీరా (సీసీఎస్ డీఎస్పీ) | ప్రసాద్ (ఎమ్మిగనూరు సీఐ) | బి.వి. విక్రమసింహా (పత్తికొండ సీఐ) | బి.కృష్ణయ్య (ఆత్మకూరు సీఐ)



యు.లక్ష్మయ్య (సీసీఎస్ సీఐ) | సుబ్రహ్మణ్యం (డీసీఆర్‌బీ సీఐ) | పవన్ కిషోర్ (సీఐ-డీఎస్‌బీ-3) | శివారెడ్డి (సీఐ ఫింగర్ ప్రింట్స్) | కృష్ణారెడ్డి (డీటీసీ సీఐ) | వేణుగోపాల్ (ఎమ్మిగనూరు రూరల్ ఎస్ఐ) | సోమ్లానాయక్ (కృష్ణగిరి ఎస్ఐ) | డి.వెంకటేశ్వర్లు (ఉలిందకొండ ఎస్ఐ) | పులిశేఖర్ (డీసీ ఆర్‌బి ఎస్ఐ) | జె.బాలవీరయ్య (డీఎస్‌బి ఎస్ఐ) | ఎన్.కృష్ణుడు (నంద్యాల టౌన్ ఎస్ఐ) | ఎస్ఎండీ రఫీ (కర్నూలు ట్రాఫిక్ పీసీ) | మధుసూదన్ (డీఎస్‌బి పీసీ)



కేఎస్ ఫయాజ్‌బాషా (డీపీవో) | బి.రంగముని (డీఏఆర్ ఆర్ఐ) | రామచంద్రనాయక్ (ఆర్‌ఎస్ఐ,ఎంటీవో, డీపీఆర్) | శ్రీనివాసరెడ్డి (కోవెలకుంట్ల సీఐ) | రంగనాయకులు (సీఐడీ, డీఎస్పీ) | ఇందిరా (సీఐడీ,డీఎస్పీ) | వెంకటరమణ (సీఐడీ రీజనల్‌ఆఫీస్ సీఐ) | కిరణ్‌కుమార్ (స్టేషన్ ఫైర్ ఆఫీసర్) | బసిరెడ్డి (కోడుమూరు, స్టేషన్‌ఫైర్ ఆఫీసర్) | ప్రతాపరెడ్డి (జడ్పీ డిప్యూటీ సీఈవో) | మాధవీలత (ఓర్వకల్లు ఎంపీడీవో) | మహేష్ కుమార్ (ఉయ్యాలవాడ ఎంపీడీవో) | జి.కృష్ణమూర్తి (జడ్పీ సూపరింటెండెంట్)



ఎస్.హాజివలి (నగర పాలక హెల్త్ అసిస్టెంట్) | శేషసాయి (నగరపాలక డీఈఈ) | మాధవరావు (శ్రీశైలం హౌసింగ్ డీఈఈ) | తిక్కన్న (హౌసింగ్ పీడీ కార్యాలయ ఏ.ఎం) | హరిబాబు (ఆర్‌అండ్‌బీ ఆదోని ఈఈ) | శ్రీధర్‌రెడ్డి (డీఆర్డీఏ-వెలుగు అదనపు పీడీ) | శ్రీనివాసులు (ఎమ్మిగనూరు ఏరియా కోఆర్డినేటర్) | చంద్రశేఖర్ (కల్లూరు ఏపీఎం) | రామసుబ్బారావు (ఏపీజీబీ ఆర్ఎం) | వి.మోహన్ (ఎల్‌డీఎం) | రామాంజనేయులు (కేడీసీసీ బ్యాంకు సీఈవో) | సీహెచ్.గౌతమ్ (సిండికేట్‌బ్యాంకు జీఎం) | సుభాష్‌చంద్రబోస్‌రెడ్డి (డీఆర్డీఏ, ఏఓ)



కృష్ణమోహన్ (డ్వామా ఏపీడీ) | సులోచనమ్మ (డ్వామా ఎంఅండ్ఈ ఏపీవో) | సుబ్బారావు (పోస్టాఫీస్ సూపరింటెండెంట్) | రామచంద్ర (ట్రాఫిక్ డీఎస్పీ) | ఎస్.వసంతకుమారి (సీపీవో,డీఎస్‌వో) | హెచ్.సూర్యకుమార్ (నందికొట్కూరు ఏఎస్‌వో) | జి.శ్రీకాంత్ (సీనియర్ అకౌంటెంట్, ట్రెజరీ) | సాంబశివారెడ్డి (సీనియర్ అకౌంటెంట్,ట్రెజరీ) | జగదీశ్వరరాజు (ఆర్‌టీవో)



తిరుపతి: ముఖ్యమంత్రి నుంచి పురస్కారం అందుకుంటున్న అదనపు దళాధిపతి అల్లాబకాష్, విశ్రాంత డీజీ ప్రసాద్‌బాబు, విజిలెన్స్ ఏడీ వెంకటేశ్వర్లు

హాయ్! బుజ్జీ!!



ఒకే ప్రశ్న



'ఫాదర్ ఆఫ్ ఆయుర్వేద' అని ఎవరిని అంటారు?

ష్‌ష్‌ష్... సీల్స్ గుర్తుపట్టేస్తాయ్!

'చిన్నీ...' అంటూ అమ్మ మనల్ని పిలిచిందనుకోండి. అది అమ్మ గొంతని మనకు అర్థమైపోతుంది. అలానే మన బంధువులు, చుట్టుపక్కల వారు ఎవరు మాట్లాడినా ఆ గొంతు ఎవరిదో మనం గుర్తుపట్టేస్తాం. ఇది మన మనుషులకు మాత్రమే తెలిసిన విద్య అనుకుంటే పప్పులో కాలేసినట్లేనండోయ్. ఎందుకంటే ఈ పనిని ఓ రకం సీల్‌లు కూడా అవలీలగా చేసేస్తాయట. ఈ మధ్యే పరిశోధనల్లో ఈ గమ్మత్తైన సంగతి తెలిసింది.

❖ సముద్రాల్లో జీవించే సీల్ జలచరాలు తెలుసుగా? వాటిల్లో ఎలిఫెంట్ సీళ్లు అని ఓ రకానివి ఉన్నాయి. వీటిలో మగవాటి ముఖానికి ఏనుగు తొండంలాంటి చిన్న నిర్మాణం ఉండటంతోనే వీటికా పేరు.

❖ సముద్ర తీరాల్లో ఇవి వందల సంఖ్యలో మందలుగా జీవిస్తుంటాయి.

❖ మనం మన చుట్టుపక్కల వారితో ఎలాగైతే కలిసిమెలిసి ఉంటామో అలాగే ఒకే మందలో ఉన్నవన్నీ ఎంతో కలుపుగోలుగా ఉంటాయి.

❖ ఇంకా విచిత్రం ఏమిటంటే ఒక దాని గొంతును మరొకటి చక్కగా గుర్తుపట్టేస్తుంది. వచ్చిన శబ్దాన్ని బట్టి అది ఏ సీల్ చేసిన శబ్దమో కూడా మిగిలిన వాటికి తెలిసిపోతుందట. ఆ ధ్వనిని బట్టి అది ఏం చెప్పాలనుకుంటుందో కూడా అర్థం చేసుకుంటుందట.

❖ ఇక పిల్ల సీళ్లు కూడా వీటి శబ్దాల్ని అనుకరిస్తూ ఒక్కో భావానికీ ఒక్కో రకం శబ్దం చేయటం నేర్చేసుకుంటాయి.

❖ శాస్త్రవేత్తలు ఇవి చేసే ధ్వనులు, వాటికి పక్కవి ఎలా ప్రతిస్పందిస్తున్నాయనే విషయాల్ని రికార్డు చేశారు. దానిపై బోలెడు పరిశోధనలు చేసేసి ఈ చిత్రమైన విషయాల్ని బయటపెట్టారు.

మీకు తెలుసా?

- సీళ్లన్నింటిలో ఎలిఫెంట్ సీళ్లే పెద్దవి. వీటిలో సదరన్, నార్తర్న్ సీళ్లని మళ్లీ రెండు రకాలు.
- ఇవి మగవి 20 అడుగుల వరకు పొడవు, నాలుగు వేల కేజీలకుపైగా బరువు పెరుగుతాయి. అంటే మనిషికంటే చాలా పెద్దవన్నమాట.
- 20 ఏళ్లకు పైగా బతుకుతాయివి.
- మందకి కొన్ని మగ సీళ్లు నాయకత్వం వహిస్తాయి.
- వీటి జత సీళ్ల కోసం మగవాటి మధ్యలో పెద్ద యుద్ధాలే జరుగుతాయి.

ఏదీ అంతిమ విజయం కాదు, తదుపరి ఆశయం, లక్ష్యం ఎప్పుడూ ఉండాలి, వాటి సాధన కోసమే కష్టించాలి


– అబ్రహం లింకన్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Pure = శుద్ధమైన
- మక్కువ = ఇష్టం

నవ్వుల జల్లులు!



తండ్రి: ఎప్పుడూ నిద్రేమిట్రా నీకు?

రవి: మీరే కదా నాన్నా! కలలు కనాలి, వాటిని సాధించాలని చెప్పారు!

- వాడపర్తి నవచరణ రాయుడు, గొల్లలవలస



తండ్రి: వాసూ! ప్రోగ్రెస్ కార్డు నాకు చూపించలేదేం?

వాసు: ఆందోళన కలిగించే విషయాలేమీ మీకు తెలియనివ్వకూడదని డాక్టరుగారు అమ్మకు చెబుతుంటే విన్నా డాడీ!

- పి.వి. రమణకుమార్, చిలకలూరిపేట

గణ గణ గణ

ఏంటీ గంట మోత అనకండేం. ఎందుకంటే ఈ గంటకీ మోత మోగేటంత చరిత్ర ఉందండోయ్! అదేంటో తెలుసుకోవాలంటే తెచ్చేసుకోండి..



గబగబా అనండి!

- ▲ SANJEEV'S SIXTH SHEEP IS SICK
- ▲ DOUBLE BUBBLE GUM, BUBBLES DOUBLE.


చిలిపి ప్రశ్న



వినయ్ టూవీలర్‌లో పెట్రోల్ లేకపోయినా వేగంగా వెళుతున్నాడెలా?

- సీహెచ్‌వీవీఎస్ మూర్తి, పాల్వంచ

భాషకూ సంగీతానికీ సంబంధం ఉందా?



ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: మనం మాట్లాడే భాషకు, సంగీతానికి ఏదైనా సంబంధం ఉందా?

- కె. లావణ్య, కూచిపూడి

జవాబు: శాస్త్రజ్ఞుల్లో చాలా మంది భాషకు, సంగీతానికి అవినాభావ సంబంధం ఉందని నిర్ధారణకు వచ్చారు. మానవులకు సంగీతానికి స్వాభావికమైన అభినివేశం లేకపోతే వారు మాట్లాడే మాటల్లో శ్రావ్యత, స్వర మాధుర్యం ఉండేవి కావు. ఆ స్వర మాధుర్యమే లేకుంటే మాట్లాడే మాటలు రోబోల నుంచి వెలువడే మాటల్లా, కేవలం శబ్దాల్లా మాత్రమే ఉండేవి. అవి వారి మనోభావాలు, ఆవేశం, సంతోషం, దుఃఖాల్ని వ్యక్తీకరించ లేకపోయేవి.

మానవుల నోటి నుంచి వెలువడే ప్రతి మాటలో ఉదాత్తమైన ఉచ్చారణ, విరామం, స్వర స్థాయి, శ్రుతి ఉంటాయి. మాటలకు సంబంధించిన ఈ ధర్మాలన్నింటినీ కలిపి భాషా శాస్త్రవేత్తలు స్వర జ్ఞానం అంటారు. కాబట్టి మానవులు మాట్లాడే మాటలకు ఉండే ఈ స్వర జ్ఞానం సంగీతంలోని స్వరాలకు దగ్గరగా ఉంటుందని, దాంతో వారి మాటలు వారి మనసులోని భావాల్ని తెలుపుతూ లయబద్ధంగా ఉంటాయని శాస్త్రజ్ఞుల భావన. 'కొందరు మాట్లాడితే వీణ మీటినట్లుంటుంది' అనే వ్యక్తీకరణను మనం వింటుంటాం. ఇప్పటి వరకు జరిగిన అధ్యయనంలో ప్రపంచంలోని ప్రతి సంస్కృతికి సంబంధించిన భాషను మాట్లాడే మాటల్లో సంగీతపు ఛాయలు లేకుండా లేవు.

- ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్

సుడోకు

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.


	4	3	7		5			
		5	2		1		4	
	6	2			4	8		
						4	8	
	8			7			3	
	5	9						
		6	9			5	7	
	7		4		2	1		
			6		7	9	2	

మొత్తం ఎన్ని?



ఇక్కడున్న బొమ్మలో మొత్తం ఎన్ని చతురస్రాలు ఉన్నాయో లెక్కకట్టగలరా?

బొమ్మలో ఉన్నవే



బొమ్మలో W ఆంగ్ల అక్షరంతో మొదలయ్యే అంశాలున్నాయి. అవేంటో పట్టుకుని గడుల్లో రాయగలరా?

W



సుడోకు:

1	4	3	7	8	5	6	9	2
8	9	5	2	6	1	3	4	7
7	6	2	3	9	4	8	5	1
6	3	7	1	2	9	4	8	5
4	8	1	5	7	6	2	3	9
2	5	9	8	4	3	7	1	6
3	2	6	9	1	8	5	7	4
9	7	8	4	5	2	1	6	3
5	1	4	6	3	7	9	2	8

జవాబులు: **బొమ్మలో ఉన్నవే:** Well. Wheel, Whale, Wolf, Web, Watermelon, Walrus, Wall **ఒకే ప్రశ్న:** ధన్వంతరి **చిలిపి ప్రశ్న:** టూవీలర్ అంటే సైకిల్ కాబట్టి! **మొత్తం ఎన్ని:** 16



యువ సైన్యం : వేడుకల్లో విద్యార్థుల ప్రదర్శన



మంత్రాలయం : ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో జెండా ప్రదర్శన



తల్లీభారతి వందనం : సాంస్కృతిక నృత్యం

వందేమాతరం.. అందరి వందనం

71వ స్వాతంత్ర్య దినోత్సవాలు అంబరాన్నంటాయి. గ్రామగ్రామాన.. వీధివీధిన మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. స్వాతంత్ర్య స్ఫూర్తిని నింపుతూ.. సమైక్యతా భావాన్ని పెంపొందిస్తూ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున అధికారిక వేడుకలకు ప్రజాప్రతినిధులు దూరంగా ఉన్నారు. ఉన్నతాధికారులే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యా సంస్థలు, రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో వక్తలు స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను గుర్తుచేసుకొన్నారు. భావిభారత పౌరులు దేశభక్తిని కలిగి ఉండాలని సూచించారు. వేడుకలను పురస్కరించుకొని నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఆస్పత్రులు, అనాథాశ్రమాల్లో దుస్తులు, పండ్లు, ఆహార పదార్థాలను పంపిణీ చేశారు.

– న్యూస్‌టుడే, కర్నూలు బృందం



విభిన్నం.. వికాసం



వందన సమర్పణ చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి అనుపమ చక్రవర్తి, న్యాయమూర్తులు





మహానంది : భరత మాతగా..



ఎమ్మిగనూరులో..



జ్ఞాపికలు ప్రదానం చేస్తున్న కలెక్టర్, ఎస్పీలు



నంద్యాలలో విదేశీయుల వందన సమర్పణ



కర్నూలు : స్వేచ్ఛావనికి వందనం



కర్నూలులో ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థినులు



ఆదోనిలో విద్యార్థుల ప్రదర్శన



నంద్యాలలో విద్యార్థుల ప్రదర్శన







జై హింద్ : నంద్యాలలో రఘువీరారెడ్డి, తులసిరెడ్డి.. కర్నూలులో కేంద్ర మాజీమంత్రి కోట్ల, ఎంపీ టీజీవీ